


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 23 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 63 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో 30 మంది ఏఎస్పీల బదిలీ




# కర్రెగుట్ట కూడా.. నక్సల్బరీ అంత చరిత్రాత్మకమే

కర్రెగుట్ట కూడా.. నక్సల్బరీ అంత చరిత్రాత్మకమే
5 దశాబ్దాల ఉద్యమం ఇప్పుడు ఆవశ్యకతను కోల్పోయింది
తెలంగాణ కేడర్ ఐపీఎస్ అధికారి సుదీప్ లఖ్తాకియా వ్యాఖ్యలు





న్యూఢిల్లీ, మే 22

దాదాపు ఐదు దశాబ్దాల క్రితం 1967 మేలో నక్సల్బరీలో జన్మించిన నక్సలైట్ ఉద్యమం ఎంత చరిత్రాత్మకమో.. కర్రెగుట్టలో జరిగిన నక్సల్స్ నిర్మూలన ఉద్యమం కూడా అంతే చరిత్రాత్మకం, కవితాత్మకంగా భావిస్తానని తెలంగాణ కేడర్ ఐపీఎస్ అధికారి, జాతీయ భద్రతా గార్డు(ఎన్ఎసజీ) బ్లాక్ కమాండో దళం మాజీ డైరెక్టర్ జనరల్ సుదీప్ లఖ్తాకియా అన్నారు. నక్సల్స్ ఏరివేతలో ఎంతో అనుభవం ఉన్న ఆయన.. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పనిచేశారు. నక్సల్స్ నిర్మూలనకు ప్రత్యేకంగా ఏర్పర్చిన గ్రే హౌండ్స్‌కు సారథ్యం వహించారు. సీఆర్‌పీఎస్ ప్రత్యేక డీజీగా బాధ్యతలు నిర్వర్తించారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శితో పాటు అనేక మంది నక్సల్స్ మరణించడం ఐదు దశాబ్దాల ఉద్యమానికి తీవ్ర విఘాతమని ఆయన పేర్కొన్నారు. సమకాలీన ప్రపంచంలో ఆధునిక భారతంలో పూర్తిగా ఆవశ్యకత కోల్పోయిన ఒక సిద్ధాంతానికి మృత్యుఘంటికలు ధ్వనిస్తున్నాయని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో అధికారం తుపాకి గొట్టం ద్వారా రాదని.. పరిజ్ఞానం, టెక్నాలజీ మాత్రమే మన ప్రజలు, సమూహాల తలరాతల్ని నిర్ణయించగలదని లఖ్తాకియా అభిప్రాయపడ్డారు. ఈ ఐదు దశాబ్దాల హింసాత్మక మార్గంలో ఎందరో అమాయక ప్రజలు తమ జీవితాల్ని కోల్పోవడం విషాదకరమని ఆవేదన వెలిబుచ్చారు. కాగా.. మొదట్లో మావోయిజాన్ని ఎదుర్కోవడంలో వ్యూహపరమైన తప్పిదాలు కొన్ని జరిగాయని లఖ్తాకియా అన్నారు. నక్సల్స్ ఉద్యమ రూపాన్ని అర్థం చేసుకోవడంలో, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఐక్యతలో, ఇంటెలిజెన్స్ సేకరణలో ఈ తప్పిదాలు జరిగాయని పేర్కొన్నారు. మావోయిస్టు ఉద్యమ రహస్య స్వభావాన్ని అర్థం చేసుకోవడంలో కూడా ఆలస్యం జరిగిందని.. రహస్యం వల్లనే ఆ సంస్థ ఉనికిలో కొనసాగిందని ఆయన అన్నారు. అందులో వ్యక్తులు ఎన్నో అలియాస్ పేర్లతో పనిచేస్తారని.. వారిని గుర్తించడానికి ప్రత్యేక ఇంటలిజెన్స్ ఆపరేషన్ అవసరమని.. గతంలో ఈ ఆపరేషనల్ ఇంటెలిజెన్స్ వల్లనే గ్రేహౌం డ్స్ విజయాలు సాధించిందని ఆయన చెప్పారు.

# పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

ఇక ప్రతి ఉగ్ర దాడికీ మూల్యం చెల్లించక తప్పదు
నా ఒంట్లో ప్రవహించేది రక్తం కాదు.. సిందూరం
సిందూరం గన్‌పౌడర్‌గా మారితే ఏమవుతుందో
మన శత్రువులు ప్రత్యక్షంగా చూశారు
రహీంఖాన్ ఎయిర్‌బేస్ ఇంకా ఐసీయూలోనే..
రాజస్థాన్ బికనేర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా
ఆపరేషన్ సిందూర్' తర్వాత తొలి బహిరంగ సభ



బికనేర్, మే 22: 'మన సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. త్రివిధ దళాలు ఎలాంటి చక్రవ్యూహం పన్నాయంటే.. వాటి దెబ్బకు పాకిస్థాన్ మోకరిల్లింది' అని ప్రధాని మోదీ అన్నారు. ఇక ప్రతి ఉగ్రవాద దాడికి ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తన వంట్లో ప్రవహించేది రక్తం కాదని.. వేడి సిందూరమని స్పష్టం చేశారు. మహిళల సిందూరం గన్‌పౌడర్‌గా మారితే ఏమవుతుందో శత్రువులు కళ్లారా చూశారని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ప్రధాని మొదటిసారి రాజస్థాన్ వచ్చారు. బికనేర్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. పహల్గాంలో ఉగ్రవాదులు కురిపించిన బుల్లెట్ల వర్షానికి 140 కోట్ల మంది భారతీయుల గుండె గాయపడిందన్నారు. అయితే, మన మహిళల నుదుట బొట్టు చెరిపేసినవారిని మన సైనికులు మట్టిలో కలిపేశారని చెప్పారు. 22 నిమిషాల్లో ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశారన్నారు. 'సాధారణంగా నేను ప్రశాంతంగా ఉంటాను. దేశం విషయానికొస్తే మాత్రం తీవ్ర భావావేశంతో,

## ప్రిన్సిపాల్ గదిలో 12 ఏళ్ల బాలికపై

# గ్యాంగ్ రేప్

యూపీలో ఘటన.. ఐదుగురు బాలుర అరెస్ట్



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

## కలెక్టర్లతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్, : ధాన్యం కొనుగోలు విషయంలో కలెక్టర్లు ఎస్ఓపి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) ఖచ్చితంగా అనుసరించాలని, అనూహ్య వర్షాల వల్ల ధాన్యానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సరిపడిన పరిమాణంలో డిఏపీ, కాంప్లెక్సులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల ముప్పును అరికట్టేందుకు జిల్లా స్థాయి,

# మరో ఐదు రోజులు వర్షాలు



హైదరాబాద్ : రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాత్రి నుంచే కొన్ని జిల్లాల్లో మొదలైన వర్షాలు.. బుధవారం ఉదయానికి రాష్ట్రమంతటా వ్యాపించాయి. అన్ని జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, నల్గొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రమే వర్షపాతం పెద్దగా నమోదు కాలేదు.
అత్యధికంగా వరంగల్ జిల్లా కల్లెడలో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.అదే జిల్లా మంగళవారిపేటలో 7.7, నల్గొండ జిల్లా తిరుమలగిరిలో 7.7, మహబూబాబాద్జిల్లా కొత్తగూడలో 7.4,

# పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

సంకల్పంతో నా రక్తం వేడెక్కుతుంది. మోదీ నరాల్లో రక్తం కాదు.. వేడివేడి సిందూరం ప్రవహిస్తోంది" అని మోదీ అన్నారు. "పాక్ ఏనాడూ మనపై ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేదు. అందుకే ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడుతోంది.

2%ఎశీంఱ4.యజూస్త్ర

%ఇకపై భారత్‌పై ఉగ్రదాడికి దిగితే ఆ దేశం ప్రతి పైసాకూ అడుక్కోవలసి వస్తుంది. భారతీయుల నెత్తుటితో ఆటలాడితే మూల్యం చెల్లించక తప్పదు. ఇది మా దృఢ సంకల్పం. ప్రపంచంలోని ఏ శక్తీ ఈ విషయంలో మనల్ని కదిలించజాలదు. ఆపరేషన్ సిందూర్.. యావత్ భారత ఉగ్రరూపం. ఇదే భారత నూతన రూపం" అని తేల్చిచెప్పారు.

అప్పుడు శపథం చేశాను..

2019లో బాలాకోట్ దాడుల తర్వాత రాజస్థాన్‌లోనే చురులో తొలి సభ నిర్వహించానని ప్రధాని గుర్తుచేశారు. 'దేశాన్ని తలవంచనివ్వనని ఈ మట్టిపై శపథం చేశా.. ఇప్పుడు మళ్లీ రాజస్థాన్‌లోని బికనేర్ వీరభూమి నుంచి చెబుతున్నాను..' భారతీయుల నెత్తురు కళ్లచూసిన వాళ్లు ప్రతి రక్తపు బొట్టుకూ మూల్యం చెల్లించారు. భారత్ నోరుమూసుకుని కూర్చుంటుందని అనుకున్నవాళ్లు ఇప్పుడు తమ ఇళ్లలో దాక్కున్నారు. తమ ఆయుధాలు చూసి గర్వించినవాళ్లు.. వారి శిథిలాల కిందే సమాధి అయ్యారు. అయితే పహల్గాంలో ఉగ్రదాడికి ఇది ప్రతీకారం కాదు.. కొత్త తరహా న్యాయం. పాక్‌తో ఇక వాణిజ్యం గానీ, చర్చలు గానీ ఉండవు. పాక్ ఆక్రమిత కశ్మీరుపైనే చర్చిస్తాం. అణు బెదిరింపులకు భయపడేది లేదు' అని స్పష్టం చేశారు.

వసతుల కల్పనకు పెద్దపీట

అభివృద్ధి చెందిన భారత్‌లో అధునాతన మౌలిక వసతుల కల్పనకు పెద్దఎత్తున కృషిసాగుతోందని ప్రధాని అన్నారు. గత 11 ఏళ్లలో రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల ఆధునికీకరణకు అసాధారణంగా పనిచేశామని చెప్పారు. గతంలో కంటే ఎన్నో ఎక్కువ రెట్ల సొమ్మును అభివృద్ధి ప్రాజెక్టులపై ఖర్చుచేస్తున్నామని తెలిపారు. రూ.1,100 కోట్లతో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 86 జిల్లాల్లో నవీకరించిన 103 అమృత్ రైల్వే స్టేషన్లను బికనీర్ సభ నుంచి వర్చువల్‌గా ఆయన ప్రారంభించారు. 1,300కిపైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు ఈ సందర్భంగా మోదీ తెలిపారు. వందేభారత్ రైలు దాదాపు 70 మార్గాల్లో నడుస్తోందని చెప్పారు. గత 11 ఏళ్లలో వందల కొద్దీ రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలను నిర్మించామన్నారు. మొట్టమొదటి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పని విస్తృతంగా సాగుతోందని చెప్పారు. మౌలిక వసతులపై ఖర్చుచేసే డబ్బుతో ఉపాధి, వ్యాపార అవకాశాలు కూడా సృష్టిస్తున్నామన్నారు.

అన్నీ సినిమా డైలాగులే: కాంగ్రెస్

రాజస్థాన్‌లో ప్రధాని వ్యాఖ్యలు గొప్పగా ఉన్నాయని.. కానీ అవన్నీ సినిమా డైలాగులేనని కాంగ్రెస్ ఎద్దేవాచేసింది. తన వల్లే భారత్-పాక్ యుద్ధం ముగిసిందన్న ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ ఎందుకు నోరెత్తరని ప్రశ్నించింది. 'ప్రధాని తక్షణమే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు పెట్టాలి. కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలి' అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. పహల్గాంలో దాడిచేసిన క్రూరహంతకులు ఇంకా స్వేచ్ఛగా ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

మండల స్థాయి, టాస్క్‌ఫోర్స్ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, సరఫరాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులతో కలసి ప్రెస్‌మీట్ నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వివరాలను ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్లకు సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో తెరచి ఉన్న నాలాలు, మాన్‌హోల్స్ మూసి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గురువారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షపాతం కారణంగా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ప్రీమాన్సూన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ధాన్యం, పత్తి కొనుగోలు, పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాలపై సమీక్షించారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారాణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ కలెక్టర్లకు వివరించారు.

రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తదుపరి పదిహేను రోజులు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు ఫైర్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు.

కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ఏర్పాడితే కాపాడేందుకు ప్రత్యేక బృందాలను మోహరించామని తెలిపారు. సివిల్ స్లపస్ ముఖ్య కార్యదర్శి డిఎస్ చౌహాన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# మరో ఐదు రోజులు వర్షాలు

వరంగల్జిల్లా చెన్నారావుపేటలో 6.7, సూర్యాపేట జిల్లా బలరాం తండాలో 6.7, పెద్దపల్లి జిల్లా ఆకెనపల్లిలో 6.6, కామారెడ్డి జిల్లా బోమనదేవిపల్లిలో 6.3, నల్గొండ జిల్లా నకిరేకల్‌లో 6, సిద్దిపేట జిల్లా అంగడి కిష్టాపూర్, మెదక్ జిల్లా మాసాయిపేటల్లో 6 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

హైదరాబాద్ సిటీలోనూ పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. బీహెచ్ఈఎల్‌లో 3.5 సెంటీమీటర్లు, పటాన్‌చెరులో 3, గచ్చిబౌలిలో 2.5, లింగంపల్లిలో 2 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

ఉప్పల్, సైదాబాద్, హిమాయత్‌నగర్, శేరిలింగంపల్లి, అంబర్‌పేట, రాజేంద్రనగర్, ముషీరాబాద్, కూకట్‌పల్లి, షేక్‌పేట, మల్కాజిగిరి తదితర ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది.

.చురుగ్గా రుతుపవనాలు..

నైరుతి రుతుపవనాలు మరింత యాక్టివ్‌అయ్యేలా వాతావరణం మారుతున్నది. అరేబియా సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం.. అల్పపీడనంగా మారుతున్నది. అది కూడా 36 గంటల్లో వాయుగుండంగా మరింత బలపడనుంది. వీటి ప్రభావంతో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.


కేరళలోకి మరో మూడు రోజుల్లోనే రుతుపవనాలు ప్రవేశించేందుకు అనుకూలంగా వాతావరణం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.ప్రస్తుతం దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమొరిన్, దక్షిణ, మధ్య బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొంది.

ప్రస్తుతం అల్పపీడనం ఏర్పడుతుండడంతో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్టు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలోనే వచ్చే మూడు రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు ఇటు కేరళతో పాటు తమిళనాడులోకి ప్రవేశించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొంది. దాని ప్రభావంతోనే దక్షిణాదిన జోరుగా వర్షాలు కురుస్తున్నట్టు వెల్లడించింది.

తగ్గిన ఉష్ణోగ్రతలు

ఉపరితల ఆవర్తనం, అల్పపీడన ప్రభావంతో మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది. హైదరాబాద్‌లోనూ ఈదురుగాలుల తాకిడి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించింది. .

# భారత రాయబార కార్యాలయ సిబ్బందిని బహిష్కరించిన పాక్



ఇస్లామాబాద్, మే 22: గూఢచర్యానికి పాల్పడారనే ఆరోపణల నేపథ్యంలో పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని ఉద్యోగిని భారత్ బహిష్కరించింది. భారత్ ఈ నిర్ణయం తీసుకున్న కొన్ని గంటలకే పాకిస్థాన్ స్పందించింది. పాకిస్థాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయంలోని సిబ్బందిపై గురువారం బహిష్కరణ వేటు వేసింది. 24 గంటల్లో పాక్ విడిచి వెళ్లాలని భారత రాయబార కార్యాలయ సిబ్బందిని ఆదేశించింది. మే 13వ తేదీన గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలపై భారత్‌లోని పాక్ రాయబారి కార్యాలయ అధికారిని దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే.

తాజాగా బుధవారం మరో పాక్ అధికారిని దేశం విడిచి వెళ్లాలంటూ ఆదేశించడంతో.. పాక్ ఈ తరహా చర్యకు దిగిందనే చర్చ జరుగుతుంది. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌లోని పాకిస్థాన్ రాయబారిని సైతం దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు పాక్ రాయబారికి వారం రోజుల గడువు విధించిన విషయం విదితమే. అలాగే దేశంలోని పాకిస్థానీలంతా భారత్ విడిచి వెళ్లాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అందుకు వారికి గడువు సైతం విధించిన విషయం విదితమే.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ ఘటనకు కర్మ, కర్త, క్రియ పాకిస్థాన్ అని భారత్ స్పష్టమైన ఆధారాలను భారత్ సేకరించింది. దీంతో భారత్ పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఆ క్రమంలో ఇరు దేశాలు ఒకదానికి ఒకటి వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. అనంతరం పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట దాడులు చేసింది. అందుకు ప్రతిగా భారత్ సరిహద్దులోని రాష్ట్రాలపైకి డ్రోనులు, క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడుల్లో27 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే.

# తెలంగాణలో 30 మంది ఏఎస్పీల బదిలీ

హైదరాబాద్ %-% తెలంగాణ పోలీసు శాఖ లో బదిలీ పర్వం కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 30 మంది ఏఎస్పీ లను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ మధ్యాహ్నం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, రెండు రోజుల క్రితమే 77 మంది డీఎస్పీ లు, అదేవిధంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ల పరిధిలో 27 మంది ఏసీపీ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. తాజాగా నేడు 30మంది ఎసిపిలకు స్థాన చలనం కలిగించారు..

## ప్రిన్సిపాల్ గదిలో 12 ఏళ్ల బాలికపై

# గ్యాంగ్ రేప్

బరెయిలీ, మే 22: పన్నెండేళ్ల దళిత బాలికపై ఐదుగురు బాలురు తాము చదువుకుంటున్న పాఠశాలలోని ప్రిన్సిపల్ గదిలో సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఆ ఘోరాన్నంతా సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. యూపీలోని మొరాదాబాద్‌లో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఐదుగురు నిందితులు 12-15 ఏళ్లలోపు వారే. బాలికతో పాటు అదే స్కూల్లో ఏడో క్లాసు నుంచి తొమ్మిదో క్లాసు చదువుతున్నారు. నిందితులంతా కూడా బాలిక ఇంటి సమీపంలోనివారే.. ఆమె సామాజిక వర్గానికి చెందిన పిల్లలే! మే 8న బాలిక, తన ఇంటి సమీపంలో ఆడుకుంటుండగా ఆమెతో మాటలు కలిపిన ఐదుగురు బాలురు.. కొద్దిసేపటికి ఆమెను అక్కడి నుంచి ఎత్తుకెళ్లారు. వారిలో ఒకరి తండ్రి స్కూల్లో వాచ్‌మన్ కావడంతో బడి తాళం చెవులు తెచ్చాడు. బడి గేటు తాళం తీసి.. ఆమెను నేరుగా ప్రిన్సిపల్ గదిలోకి తీసుకెళ్లారు. అక్కడ మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్‌ను బాలికతో తాగించారు. ఆమె మత్తులోకి జారుకోగానే ఒకరి తర్వాత మరొకరు అత్యాచారానికి ఒడిగట్టారు. కొన్నిరోజులకు ఆ వీడియోను ఆ బాలురే నెట్‌లో పెట్టారు. ఈ నెల 19న బాలిక పొరుగింటి మహిళ ఆ వీడియోను చూసి.. దారుణం గురించి బాధితురాలి తల్లికి చెప్పింది. బాలిక తల్లి అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట ప్రవేశపెట్టారు.

# బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరింది.. ఆది శ్రీనివాస్ హాట్ కామెంట్స్



%హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖపై  తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్  షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరిందని అన్నారు. కవిత రాసిన లేఖతో లుకలుకలు బయటపడ్డాయని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్ కలిసి పనిచేస్తోందని తాము చాలాకాలంగా చెబుతున్న మాటలను కవిత సమర్థించారని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. బీజేపీపైన పల్లెతు మాట మాట్లాడకుండా కేసీఆర్ వ్యవహరించిన తీరును కవిత కడిగి పారేసిందని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనపడటం వల్లనే బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తున్నట్లు కవిత అంగీకరించారని ఆది శ్రీనివాస్ చెప్పారు

కవిత పచ్చి నిజాలు మాట్లాడారు..

'కవిత పచ్చి నిజాలు చెప్పారని.. మేం చాలా కాలంగా చెబుతున్నాం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ నియంతృత్వ వైఖరీని కూడా కవిత నిలదీశారు. పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేసీఆర్ ఒక్కరే ప్రసంగించడాన్ని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్ వైఖరీని ఆయన కూతురే తప్పుపడుతోంది. ఇక ప్రజలకు వాళ్లేమీ సమాధానం చెబుతారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కవిత తేల్చి చెప్పింది. పార్టీ నాయకులను కలవకుండా ఏకపక్ష పోకడలకు పోతున్నారని ఆమె చెప్పారు. కవిత లేఖపైన బీఆర్ఎస్ నాయకత్వం స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలి. మా సీఎం రేవంత్ రెడ్డి మీద ఒంటి కాలిపైన లేస్తున్న కేటీఆర్ ముందు తన చెల్లికి సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు..

ఆ నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు..

'కవితకు సమాధానం చెప్పకుండా ఇతర పార్టీలను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు. కల్వకుంట్ల కుటుంబంలో లుకలుకలు ఉన్నాయి. మాజీమంత్రి హరీష్‌రావు అలగడంతో ఇంటికి వెళ్లి కేటీఆర్ బతిమాలాడు. కవిత లేఖతో బీఆర్ఎస్ ఇద్దరికి మాత్రమే పరిమితం అయిందని తేలింది. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో జరిగిన దోపిడి గురించి కూడా కవిత ప్రశ్నిస్తే బాగుంటుంది. పంపకాలు, పదవుల్లో తేడా వచ్చి కేసీఆర్ కుటుంబంలో లేఖలు రాసుకుంటున్నారు. బీఆర్ఎస్ పని ఇక అయిపోయింది. కేటీఆర్.. ముందు నీ ఇళ్లు సరిదిద్దుకో. అధికారంలో ఉన్నప్పుడు ఫామ్ హౌస్‌లోనే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యాడు. కేసీఆర్ తీరును ఆయన కూతురే తప్పుపడుతోంది. ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# అమృత్ భారత్ స్కీమ్.. తెలంగాణలో ప్రధాని మోదీ ప్రారంభించనున్న రైల్వే స్టేషన్లు ఇవే

కేంద్రం తీసుకొచ్చిన అమృత్ భారత్ స్కీమ్%ొ%తెలుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లకు మహర్దశ తీసుకొచ్చింది. ఈ స్కీమ్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది మోదీ సర్కార్. ఇందులో భాగంగా మొదటి విడతలో 103 రైల్వే స్టేషన్లు ఇవాళ్టి నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లతో పాటు ఏపీలోని సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌ను నేడు ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు.

ఆధునీకరించిన రైల్వే స్టేషన్లను ఇవాళ ప్రారంభించనున్నారు ప్రధాని మోదీ. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద లక్ష కోట్ల రూపాయల అంచనా వ్యయంతో దేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ అభివృద్ధి పనులను 2023 ఆగస్టులో ప్రధాని మోదీ ప్రారంభించారు. తెలంగాణలో 2,750 కోట్ల రూపాయలతో 40 రైల్వేస్టేషన్లను అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లోనూ తెలంగాణకు 5 వేల 337 కోట్ల రూపాయలు కేటాయించారు.

# ఉపాధి కూలీలను ఎక్కువగా పెంచి కాల్వ పూటికను త్వరగతిన తొలగించాలి





## జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష

ఓదెల/ పెద్దపల్లి మే 22(అక్షరం న్యూస్)

కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి.

చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు చేపట్టాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు ఈ సందర్భంగాఓదెల మండలంలోని డి 86 ఎస్సారెస్పీ కాలువలను గ్రామీణ అభివృద్ధి అధికారి ఏం కాలిందని తో కలిసి పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్షఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని . మండలంలోని కాల్వలను వర్షా కాలం లోగా మేయిన్ కేనాల్ తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజుల లోగా కాల్వల పనులు పూర్తి చేయాలని దాదాపు 40 కిలోమీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటిపారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, మరియు పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మత్తు పనులు కూడా చేయాలని తెలిపారు. అదేవిధంగాగ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్, ఏపిఓ రమేష్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్ తో పాటు ఎస్సారెస్పీ ఏ ఈ ఈసీ శ్వేత టి ఏ జనార్ధన్ మరియు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఆయన చూపు సజీవం

**అనారోగ్యంతో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మృతి**

**- విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, బిడ్డలు**

**- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**

**- కుటుంబాన్ని అభినందించిన ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్**



ఓదెల/ పెద్దపల్లి మే 22(అక్షరం న్యూస్)

ఇద్దరు అందులకు చూపును ప్రసాదించాలనే సామాజిక దృక్పథంతో.. తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, కూతుర్లు జిల్లాలో పలువురికి ఆదర్శంగా నిలిచారు.

గోదావరిఖని ఫైవిఇంక్లైన్ ఏరియాలో నివాసం ఉంటున్న ముత్యాల కనకయ్య అలియాస్ మొండయ్య (82) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. కనకయ్యకు భార్య లక్ష్మీ, కొడుకులు చంద్రమౌళి, సంపత్, రాజన్న తోపాటు కూతుళ్లు సమ్మక్క, అనసూయ ఉన్నారు. తండ్రి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చని ఓదెలలో ఫిట్టర్ గా పని చేస్తున్న మృతుని కుమారుడు చంద్రమౌళికి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి అవగాహన కల్పించారు. స్పందించిన చంద్రమౌళి కుటుంబ సభ్యులతో మాట్లాడి తండ్రి కళ్లను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. గురువారం సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ... కనకయ్య మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా మరో ఇద్దరి దేహంలో ఈ లోకాన్ని చూస్తాయన్నారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ అభినందన పత్రాన్ని మాజీ సర్పంచ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యువతకు ఉపాధి కల్పన కోసం పి.ఎం.ఈ.జి.పి పథకం అమలు**

**పి.ఎం.జే.జే.బీ.వై ద్వారా పేదలకు 2 లక్షల జీవిత బీమా**

**పి.ఎం.ఎస్.బీ.వై ద్వారా తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా**

**కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి మే -22 అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో కోరారు.యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

పి.ఎం.ఈ.జి.పి పథకం దరఖాస్తు చేసుకోవాలంటే 18 సంవత్సరాలు వయస్సు,8వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ పథకం కింద తయారీ రంగం యూనిట్ స్థాపనకు 50 లక్షల, సేవారంగం యూనిట్స్ స్థాపనకు 20 లక్షల రూపాయలకు మించకుండా కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు నూతన రుణాలు సబ్సిడీలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు విస్తరణకు కూడా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని, ఆన్ లైన్ %ఎజఱఎశీఅశ్రీఱఅవ.స్త్రశీఙ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

18 నుంచి 50 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.జే.జే.బీ.వై జీవిత బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, 55 సంవత్సరాల వరకు ఈ పాలసీని డేటా పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. పి.ఎం.జే.జే.బీ.వై క్రింద ఏటా 436 రూపాయల ప్రీమియం చెల్లిస్తే ఏ కారణం చేత మరణించినా 2 లక్షల రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు. 18 నుంచి 70 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.ఎస్.బీ.వై ప్రమాద బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, పి.ఎం.ఎస్.బీ.వై క్రింద ఏటా 20 రూపాయల బీమా చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి 2 లక్షల రూపాయలు, పాక్షిక వైకల్యానికి లక్ష రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు.పజల ప్రయోజనార్థం అమలు చేస్తున్న పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎస్.బీ.వై, పి.ఎం.జే.జే.బీ.వై వంటి పథకాలను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అర్జీదారులకు నేడు ఇంటర్వ్యూ



కరీంనగర్/చిగురుమామిడి /మే 22 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయ రుణాలను అందించబోతున్నది.ఈ ప్రక్రియకు సంభందించిన అర్హులైన యువతను ఎంపిక చేయడానికి మండలంలోని బొమ్మనపల్లి ,చిగురుమామిడి ,ఇందుర్తి ,నవాబుపేట, రేకొండ ,సుందరగిరి గ్రామాల నుండి రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు ఉదయం 10:00 గంటలకు చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో జరిగే ఇంటర్వ్యూ కు హాజరు కావాలని ఎంపీడీఓ మధుసూదన్ తెలిపారు.అర్జీదారులు ఈ ఇంటర్వ్యూకు సంబంధిత పత్రాలతో హాజరుకావాలన్నారు,వ్యవసాయాధారిత పథకాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు భూమి సంబందించిన పాస్ బుక్ లు తప్పనిసరిగా తీసుకొనిరావాలన్నారు.

# ఆపరేషన్ సింధూరులో దాగి ఉన్న అసలు నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలి.

## సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్




ఎన్టీపీసీ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 18 నుండి 24 వరకు పహేల్గాం హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆపరేషన్ సింధూరిలో దాగివున్న అసలు నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలనీ డిమాండ్ చేస్తూ నిరసన ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ , జిల్లా నాయకులు చిలుక శంకర్ మాట్లాడుతూ పహేల్గాం లో ప్రధానంగా పర్యాటకులను మతం ఆధారంగా దారుణంగా చంపడం స్థానికంగా ఒకరు మరణించడం జరిగింది కాశ్మీరుతో సహా సమాజమంతా విస్తృతంగా ఖండించంది లోయలో పర్యటకులను లక్ష్యంగా చేసుకొని జరిగిన మొదటి దాడి ఇది ఈ ఉగ్రవాద దాడిని ఖండిస్తూనే భద్రత లోపాలతో సహా సంఘటనలకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ప్రజాస్వామ్య ప్రజాభిప్రాయం డిమాండ్ గా ముందుకు వచ్చిందనీ అందువల్ల ఫహేల్గాం హత్యలపై సమగ్రమైన ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

పహెల్దాం హత్యలపై పూర్తిస్థాయి ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆపరేషన్ సింధూరం సంబంధించిన అన్ని వాస్తవాలను బహిర్గతం చేయాలనే డిమాండ్ చేశారు

ఈ దాడుల ప్రారంభం జరిగిన తీరు కాల్పుల విరమణ ఒప్పందం వీటిలో సామ్రాజ్యవాద శక్తుల పాత్రతో సహా దేశ ప్రజల అన్నింటిని తెలుసుకోవాలనుకుంటున్నారని విదేశీ శక్తులు ముఖ్యంగా అమెరికా పాత్రతో సహా అన్నింటిని తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారన్నారు మోడీ ప్రభుత్వం ఈ అంశంపై పారదర్శకంగా ఉండాలని ఫైల్గాం హత్యలపై పూర్తిస్థాయి ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని ఆపరేషన్ సింధూరు కు సంబంధించిన అన్ని విషయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ నాయకులు పుట్ట స్వామి, రామ టెంకి రాయమల్లు, రవీందర్ ,సత్యం నాగరాజు, మహేందర్ , రాయమల్లమ్మ, ఓదమ్మ, భాగ్యక్క ,రెడ్డి లక్ష్మి, పద్మ ,రాజేశ్వరి, ఎస్ ప్రసాద్, శంకరమ్మ, తో పాటు 30 మంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకుల మృతి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 /తల్లాడ (అక్షరంన్యూస్)





తల్లాడ : రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందిన ఘటన గురువారం తల్లాడఎన్టీఆర్ కాలనీ దాటిన తర్వాత దేవరపల్లి, హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగింది. ఎస్సై కొండలరావు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

కల్లూరు మండలం చంద్రు పట్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి రాంబాబు (28) అత్తగారు ఊరైన తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామానికి బుధవారం సాయంత్రం ఫ్యామిలీతో కలిసి వచ్చారు. గురువారం వరసకు బావమరిది అయిన తిరుపతిరావును బైక్ పై తల్లాడలో తెగబెట్టేందుకు బయలుదేరగా రాంబాబు కొడుకు క్రిశాంత్ (7) తను వస్తానని మారామ్ చేయడంతో బైక్ పై ముగ్గురు కలిసి తల్లాడ వచ్చారు. తిరుపతిరావు తల్లాడ బస్టాండ్ లో దింపి తండ్రి కొడుకులు తిరిగి రామచంద్రపురం వెళుతుండగా ఎన్టీఆర్ కాలనీ దాటిన తర్వాత ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ వీరు ప్రయాణిస్తున్న బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో క్రిశాంత్ అక్కడికక్కడే చనిపోగా తీవ్ర గాయాలైన రాంబాబును 108 వాహనంలో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే చనిపోయాడు.



ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా రాంబాబుకు ఇద్దరు మగ పిల్లలు చనిపోయిన క్రిశాంత్ పెద్దవాడు తండ్రి కొడుకులు చనిపోవడంతో చంద్రుపట్ల గ్రామంలో విషాదం నెలకొంది.



# దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాక కుటుంబ అభిమాని పిట్టల రవి డిమాండ్.

పెద్దపల్లి రూరల్ మే 22 అక్షరం న్యూస్

తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా దేవదాయ శాఖ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో స్థానికంగా ఎంపీ అయినా గడ్డం వంశీకృష్ణ ఫోటో పెట్టకుండా సీఎం పర్యటనకు ఎంపీకి కనీసం ఆహ్వానం కూడా ఇవ్వకుండా, సాక్షాత్తు పార్లమెంట్ సభ్యుడు. భారతదేశంలో అత్యున్నతమైన స్థానం పార్లమెంటు అలాంటి పార్లమెంటు నుంచి చట్టం రాయబడతాయో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆ రోజే కులాలకు గౌరవం రావాలంటే రిజర్వేషన్లు ఇచ్చి చట్టసభల్లో ఉంటేనే గౌరవించబడతారని ఆలోచనతో ఆనాడు రాజ్యాంగాన్ని రాశారు,కానీ నేడు కేవలం ఒక దళిత ఎంపీ అయినందుకేనా ఈ అవమానం కాక కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఐదు దశాబ్దాల అనుబంధం ఉంది.ఏకంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి కాక తన సొంత ఇంటిని పార్టీకి ఇచ్చిన గొప్ప వ్యక్తి అలాంటి కాక వారసుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టి ప్రజల చేత ఎన్నుకున్న పార్లమెంట్ సభ్యునిపై కుల వివక్షన సరికాదని యువకుడిగా కేవలం 35 ఏళ్ల వయసులోనే ఎంపీగా గెలిచిన నాటినుండి నేటి వరకు సింగరేణి ప్రాంత సమస్యలపై నిరుద్యోగుల కోసం నిత్యం పార్లమెంట్లో ఎప్పటికప్పుడు తన గళం విప్పుతూ ప్రజల చేత మన్ననలను పొందుతున్నారని,కాంగ్రెస్ పార్టీలో కాక కుటుంబానికి ఉన్న అనుబంధం ఉన్న వ్యక్తి కాబట్టి ఇప్పుడు కట్టడి చేయకపోతే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని కొంతమంది నాయకులు కావాలని కార్యక్రమాలకు పిలవకుండా ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారు.ఇలాంటి పొరపాట్లు ముమ్ముందు జరగకుండా సరస్వతి పుష్కరాల్లో ప్రోటోకాల్ పాటించని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వార్డ్ నెంబర్ పిట్టల రవి డిమాండ్ చేసారు.



# పైరవీలకు తావు లేకుండా అర్హులకు సంక్షేమ పథకాల అమలు

## మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్/ చిగురుమామిడి /మే 22 అక్షరం న్యూస్
చిగురుమామిడి న్యూస్:

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీలో కొత్తధనంతో పాటు నేటి యువతకు రాజకీయ,నాయకత్వ లక్షణాల పెంపుదల కోరుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలోని పాత రాహుల్ జూనియర్ కళాశాల ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల దరఖాస్తు,సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి,జిల్లా ఇంచార్జి పరిశీలకులు శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డిల సమక్షంలో నిర్వహించారు.మొదట సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు,మాజీ జడ్పీటీసీ గీకుర్ రవీందర్,జిల్లా నాయకుడు చిటుమల్ల రవీందర్,పార్టీ అనుబంధ సంఘాల నాయకుల సలహాలు సూచనల తెలుసుకున్నారు.ఈ వారు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించి నాయకత్వం అవకాశాలు ఇవ్వాలని,కొత్త పాత అనే తేడా లేకుండా పనిచేస్తున్న ప్రతీ ఒక కార్యకర్తను పార్టీలో గుర్తించాలని పలవురు నాయకులు సలహాలు సూచనలు చేశారు.గ్రూప్ రాజకీయాలు చేయకుండా పార్టీ కోసం పనిచేసే వారికే గ్రామ, మండల,జిల్లా స్థానాలలో అవకాశాలు ఇవ్వాలన్నారు.ముఖ్యంగా నాయకత్వం కార్యకర్తలకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.అనంతరం సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీని కార్యకర్తలు పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పని చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ మొదలైన సంక్షేమ పథకాలు గ్రామల్లోని ప్రజల మధ్యకు తీసుకెళ్లాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గంలో 1247 ఇండ్లు మాత్రమే మంజూరు చేస్తే 443 ఇండ్లు మాత్రమే నిర్మించారు 243 చిన్న ముల్కనూర్ లో నిర్మించారు 163 హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ మండలంలో 40 ఇండ్లు మాత్రమే నిర్మాణం చేశారు.ఇల్లు లేని పేదవారిని మరచిపోయారని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు ప్రతీ



గ్రామంలో నిర్మించి ఇచ్చామో అదేవిధంగా నేడు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాబోతున్నాయి,ఎలాంటి పైరవీలకు తావు లేకుండా పేదవారికి అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాం అన్నారు.ఇచ్చిన హామీలు భవిష్యత్ లో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలియపరచండని అన్నారు.ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం హుస్నాబాద్ నియోజకవర్గం పేరు గౌరవంగా తీసుకుపోతున్నామని,స్థానిక ఎన్నికల్లో పార్టీ 100 శాతం గెలవడానికి కృషి చేస్తా అన్నారు.అందరు కలిసి ఐక్యంగా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఆయా గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ మహిళా నాయకురాల్లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

**డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషిరుద్దీన్**
**చెడు వ్యసనాలు వద్దు ఉద్యమాలే ముద్దు**
**అంటూ నిరుద్యోగ సమస్యపై పోరాడుదాం..**
**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

గంజాయి,డ్రగ్స్ మాదిక ద్రవాలు నిర్మూలించాలని, యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30వ తారీకు నుంచి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు

స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో యువత మొత్తం గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాల చెడు వ్యసనాలు వైపు కొట్టుకుపోతున్నదని ఆరోపించారు ఈ మాదిక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు మొత్తం దెబ్బతింటున్నాయని యువత గంజాయి డ్రగ్స్ చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో జిల్లాలు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని పని చేసుకోవటానికి ఉపాధి లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు, ఆన్‌లైన్ బెట్టింగు నిషేధించాలని



ఎటువంటి షరతులు లేకుండా నిరుద్యోగ యువతకి రాజీవ యువ వికాసం ద్వారా లోన్లు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి 10000 ఇవ్వాలని డిమాండ్ స్థానిక పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వ విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని ఈ సైకిల్ యాత్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి...

**సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కు మార్గం ..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23/ వైరా (అక్షరంన్యూస్)

బోనకల్:- హరిత విప్లవ పితామహుడు
డాక్టర్ స్వామినాథన్ నాయకత్వంలో 2005 లో ఏర్పడిన జాతీయ వ్యవసాయ కమీషన్ నివేదిక పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం బోనకల్ మండలం పెద్ద బీరవల్లి లో ఆళ్ళ హనుమంతరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కోసం యూపీఏ వన్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ 2006 నివేదిక కేంద్ర ప్రభుత్వం కు అందించి
ఇరవై సంవత్సరాలు అవుతున్నా అమలుకు నోచుకోలేదు అని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చు పరిగణనలోకి తీసుకుని పంటల ధరలు నిర్ణయం చేయాలి అని నరేంద్ర మోడీ ప్రభుత్వం భూమి కౌలు, కుటుంబ సభ్యులు శ్రమ, పెట్టుబడి పై వడ్డీ మొదలగు అంశాలు ఉత్పత్తి ఖర్చు నుంచి మినహాయించి ధరలు నిర్ణయం చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం ధరలు నిర్ణయం చేస్తున్నాము అని రైతులను తప్పు దారి పటించే ప్రయత్నం చేస్తుంది అని అన్నారు సమగ్ర ఉత్పత్తి ఖర్చు కి అదనంగా ఏభై శాతం జోడించి పంట ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయడం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు లో అతిముఖ్యమైన అంశం అన్నారు, వ్యవసాయం లో రెట్టింపు దిగుబడి సాధించిన రైతులకు గిట్టుబాటు కావడం లేదని దీనికి కారణం మద్దతు ధర లేకపోవడం వల్ల



అన్నారు,గిట్టుబాటు ధరలు కోసం దేశవ్యాప్తంగా రైతులు జరుపుతున్న ఉద్యమం లో భాగస్వాములు కావాలని కోరారు,
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి అమలు చేయనునా భూ భారతి చట్టం రైతులు సమస్యలు పరిష్కారం చేయలేదు అని కేవలం భూ యజమానులు సమస్యలు పరిష్కారం చేస్తుంది అని అన్నారు , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ యజమాన్య సమస్యలు పరిష్కారం చేస్తుంది అని అన్నారు, కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2011 లైసెన్స్ డు సాగు దారుల చట్టం తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సోసైటి ఛైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, ఆళ్ళ ప్రసాద్,

# తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం,ఇది దేశానికే గర్వకారణం ..మాజీ ఎంపీ నామ

**రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ..మాజీ ఎంపీ నామ**
**రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై కుట్రలు..మాజీ ఎంపీ నామ**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో
అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హెూదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవరసం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలో నీటి కొరత రాకుండా నదుల అనుసంధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.



# నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు..

ఏడిఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ,ఎస్సై రామారావు, ఏఓ మయాన్ మంజు ఖాన్








**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా రైతు వేదిక నందు వైరా మండల విత్తన డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు టీ కరుణ శ్రీ మాట్లాడుతూ విత్తన డీలర్లు ఎవరికైనా నకిలీ విత్తనాలు
విక్రయిస్తే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విత్తనాలు కొన్న రైతులకు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని డీలర్లకు సూచించారు. అంతేకాకుండా
విత్తనాలకు సంబంధించిన స్టాకు బోర్డులు ఏర్పాటు చేయాలని, విత్తనాల యొక్క వివరాలను రిజిస్ట్రేషన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని టి కరుణశ్రీ వివరించారు.
ఎస్సై పి. రామారావు మాట్లాడుతూ విత్తనాలు అమ్మే డీలర్లు ధరల పట్టికను ప్రదర్శించాలని, గడువు దాటిన పురుగు మందులను విక్రయించకుండా వాటిని తీసివేయాలని సూచించారు.
మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా
లూజు పత్తి విత్తనాలు అమ్మితే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ వాసంతి, డీలర్ అసోసియేషన్ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య , బిజినపల్లి కోటేశ్వరరావు , యలమందల నగేష్ , బండారుపల్లి కృష్ణ , మేడూరి శ్రీను , వెంకట అప్పారావు , ఏలూరు వెంకటేశ్వరరావు , దారా మోహన్ రావు , వైరా సొసైటీ సీఈవో , మండల పరిధిలోని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## లతోట వారి వివాహ మహెూత్సవకార్యక్రమంలో పాల్గొన్న.. ఆర్కా హాస్పిటల్ అధినేత డాక్టర్ రవికుమార్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 /తల్లాడ (అక్షరంన్యూస్)**

అన్నారుగూడెం గ్రామంలో జరిగిన తోటవీరయ్య పద్మావతి దంపతుల కుమారుడు చిరంజీవి కృష్ణారావు, లక్ష్మిఉషశ్రీల వివాహ మహెూత్సవానికి హాజరైన ఆర్క హాస్పిటల్ అధినేత డాక్టర్ కుసుమ రాజు రవి కుమార్, మాలతి దంపతులు. ఈ మహెూత్సవంలో పాల్గొని చిరంజీవి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు ఆపతి వెంకట రామారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పంచ కట్టు వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్..



రఘునాథపాలెం మండలం బాబోజీ తండా గ్రామానికి చెందిన ఆంగోతు లక్ష్మణ్- హరిత మరియు ఆంగోత్ వినోద్ కుమార్ - కళ్యాణి ల కుమారులు చిరంజీవులు రిత్విక్, సాత్విక్ , హర్షవర్ధన్ చైతు వర్ధన్ ల పంచ కట్టు వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. తదనంతరం బంధువుల సమక్షంలో జరిగిన
ఇష్టా గోష్టి కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అనేక సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుందని, దానిలో భాగంగా దాదాపు 30 సంవత్సరములు పైగా మాదిగ లు ఎస్ సీ రిజర్వేషన్ కొరకు పోరాటం చేస్తున్నారని, ఏ ప్రభుత్వం కూడా దాన్ని పట్టించుకోలేదని, ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకొని ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా శాస్త్రీయ పద్ధతులలోతెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిపించి, బీసీ లకు 42% రిజర్వేషన్ ప్రకటించారని, ఇంకా రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించని ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ సాంక్రియా, ద్వాలి, భూక్య హరిదాసు ఝాన్సీ, భూక్య శ్రీను బానోత్ రామకృష్ణ, ధరావత్ అనురాధ, మాలోత్ బాలాజీ,భుక్యా నాగరాజు, మా లోతు గోపి, బద్దల సంగయ్య మేకల మహేష్ బాబు, భూక్య హరికృష్ణ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మావోయిస్టులను హత్య చేసిన ఫాసిస్టు చర్యను ఖండించండి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 /వైరా (అక్షరంన్యూస్)

అడవుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన "ఆపరేషన్ కగార్"
నేడు హత్యాకాండకి బహిరంగ లైసెన్స్ ఇవ్వడం దారుణ చర్యగా ఉన్నదని. బుధవారం చత్తిస్ గడ్ రాష్ట్రం లోనారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ అడవుల్లో కేంద్ర సాయుధ బలగాల కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు
25 మందికి పైగా మృతి చెందినట్లు తెల్సింది. ఒకవైపు శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్న సమయంలో ఇలాంటి దారుణనికి ఒడిగట్టడం ఫాసిస్టు నీతిని అవలంబించిందని. ఆపరేషన్ కగార్ ఆపాలని మేధో వర్గాలు, ప్రజాతంత్ర వాదులు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర సర్కార్ ని కోరుతున్నా మోడీ, అమిత్ షాల ప్రభుత్వం స్పందించకపోగా తమ నరమేధాన్ని తీవ్రతరం చేసిందని. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అంతిమంగా అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఫహల్గామ్ "ఉగ్రదాడి" క్రూర నేరస్తుల నుండి పర్యాటకులకు భద్రత కల్పించడానికి, ఆ దాడి తర్వాత నేరసుల్ని బంధించి శిక్షించడానికి లేని శ్రద్ధ శాంతి చర్చల్ని కోరుతున్న మావోయిస్టు పార్టీ మీద కేంద్రీకరణ చేస్తున్న క్రూర విధానాన్ని ఖండించాలని
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా కల్లూరుడివిజన్ కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాసరావు తల్లాడ ఏన్కూర్ సంయుక్త మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లుపిలుపునిచ్చారు.దేశ ప్రజలు మూల సంపదనుదోచుకుంటున్ననేరస్తుల్ని వదిలేసి,
ఈ ఆపరేషన్ కగార్ కి ప్రాధాన్యత ఇవ్వడాన్ని నిరసించాలని వారు ప్రజలకి విజ్ఞప్తి చేశారు.

కగార్ ఆపరేషన్ ని వెంటనే ఆపాలనీ, సైనిక బలగాలను వెనక్కి రప్పించాలనీ, ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు ఈ బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు మరియు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ విప్లవజోహార్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని వారు పిలుపునిచ్చారు.

## సింగరేణి గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత నివారించండి..

### స్పెషలిస్టులను ఏర్పాటు చేయండి..

### సిఎండిని కలిసి విజ్ఞప్తి చేసిన రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని మరిన్ని సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సింగరేణి సిఎండి బలరాంతోవిజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌ను రామగుండం ప్రాంతంలోని కార్మికులకే కాకుండా మంచిర్యాల, మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి మరియు భూపాలపల్లి ప్రాంతాల నుండి కూడా వేలాదిమంది సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో హాస్పిటల్ సదుపాయాలను విస్తరించడం అత్యవసరమని వారు తెలిపారు.శాశ్వత ప్రతిపాదికన స్పెషలిస్ట్ వైద్యుల నియామకం:

1. న్యూరో ఫిజిషియన్
2. పెడియాట్రిషియన్ (శిశు వైద్య నిపుణుడు)
3. స్పెషలిస్ట్ (కానీ, ముక్కు, గొంతు)
4. ఓఫ్థాల్మోలాజిస్టు (కంటి వైద్యుడు)
5. రేడియోలాజిస్టు
6. ఎక్స్ట్రా ఫిజిషియన్
7. న్యూరో ఫిజీషియన్
8. కంటి వైద్య నిపుణులు



ఈ నియామకాలు జరిగితే కార్మికులకు ప్రాథమికం నుండి స్పెషలిస్టు స్థాయి వరకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

సాంకేతిక సిబ్బంది నియామకాలు: మరియు టెక్నీషియన్/ఆపరేటర్ నియామకం కోసం కూడా ప్రతిపాదన చేశారు. ఈ పరీక్షలు గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణలో కీలక పాత్ర పోషిస్తాయి.డయాలసిస్ యూనిట్ విస్తరణ: ప్రస్తుతం ఉన్న డయాలసిస్ బెడ్స్ సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, అదనంగా 5 బెడ్స్ మంజూరు చేయాలని కోరారు. పెరుగుతున్న కిడ్నీ సంబంధిత రోగాల వల్ల డయాలసిస్ అవసరం అధికమవుతున్న నేపథ్యంలో ఈ అభ్యర్థన తగినదే అని వారు తెలిపారు. ఈ సమావేశంలో, గౌరవ రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌ను ఒక ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన, కార్మికులకు సులభంగా అందుబాటులో ఉండే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ మేరకు సింగిరెడ్డి సిఎండి బలరాం నాయక్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతిని సానుకూలంగా పరిశీలిస్తూ, కార్మికుల ఆరోగ్యమే సంస్థ అభివృద్ధికి మౌలికం అని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలిచ్చారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడున్న డయాలిసిస్ పేషంట్లుకు...అపన్న హస్తం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని జిఎం కాలనీకి చెందిన.ఎస్. రత్నాకర్ రావు - శశికళ కూతురు, అమెరికా డల్లాస్ లో ఉండే ప్రణిత - భార్గవ్ పెళ్ళి రోజు సందర్భంగా... ప్రణిత అమ్మ, .అలాగే, పద్మ - ఓంకార్ స్వామి కూతురు, అమెరికా న్యూ జేర్సీలో యంఎస్ పూర్తి చేసిన అలేఖ్య పుట్టిన రోజు సందర్భంగా గురువారం అలేఖ్య అమ్మ, నాన్న పుణ్య కార్యం చేపట్టారు...అనుదీప్ చారిటేబుల్ ట్రస్ట్, మగువ లయన్స్ క్లబ్ సారథ్యంలో... జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణ లో...డయాలిసిస్ పేషంట్లకు నిత్యావసర సరుకులను ఆరుగురు డయాలిస్ పేషంట్లు ఈ సరుకులను అందించారు.ఈ కార్యక్రమానికి జ్యోతి గాంధీ పౌండేషన్ కార్యనిర్వాహకుడు దయానంద్ గాంధీ అధ్యక్షత వహించారు...ఈ కుటుంబాల సేవ నిరతిని పలువురు కొనియాడారు.

## నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గోదావరిఖని జిఎం కాలనీలో నివాసముండే తాహెరాకు తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించారు. వారి తాత, నానమ్మ పెళ్లి సహాయానికై ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నసీమా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. 32వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఐత శివ రూ.3 వెలు, ఆర్కే గ్రూప్ చైర్మన్ రాజ్ కుమార్ రూ.2 వెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు, రాజేష్, వహీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఎక్తా ర్యాలీకి తరలిన బీజేపీ నాయకులు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-22(అక్షరం న్యూస్)**

కరీంనగర్ లో జరగబోయే హిందూ ఏక్తా ర్యాలీ కి ముస్తాబాద్ మండలం చీకోడ్ బిజెపి నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి భాద నరేష్ మాట్లాడుతూ దేశంలో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని అదేవిధంగా వివిధ పార్టీలకు ఉన్నటువంటి హిందువులందరూ ఒకేసారి వచ్చి హిందూ సమాజంపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని హిందూ ఐక్యతను చాటి చెప్పాలని బాధ నరేష్ వివరించారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజు యాదవ్, పిట్ల ఎల్లం, బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్, గున్నాల వెంకటస్వామి గౌడ్, బీజేవైఎం నాయకులు గున్నాల సాయి గౌడ్, గూడ బాలేశ్వర్ రెడ్డి గున్నాల రమేష్ గౌడ్ కాంపల్లి ప్రశాంత్ ఆశ హరీష్ రంజిత్ అమర్ ఎనగందుల కృష్ణ, నేపాల్, లింగం, మల్లయ్య బాలమల్లు దేవయ్య భాను తదితరులు పాల్గొన్నారు

# ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన తొలి మహిళా సిఐఎస్ఎఫ్ అధికారిణి గీతా సమోటా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



అసాధారణ ధైర్యం, ధైర్యసాహసాలు మరియు దృఢ సంకల్పం ప్రదర్శించి, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన గీతా సమోటా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మొదటి మహిళా అధికారిణిగా చరిత్ర పుస్తకాలలో తన పేరును లిఖించుకున్నారు.ఫీచర్ చేయబడిన చిత్రంగీతా సమోటాప్రకటనధైర్యసాహసాలు, ధైర్యసాహసాలు, దృఢ సంకల్పాల అసాధారణ ప్రదర్శనలో, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కి చెందిన గీతా సమోటా, భూమిపై ఎత్తైన శిఖరం అయిన 8,849 మీ (29,032 అడుగులు) ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మొదటి మహిళా అధికారిణిగా చరిత్ర పుస్తకాలలో తన పేరును నమోదు చేసుకున్నారు.సీనియర్ సిఐఎస్ఎఫ్ అధికారులు ఈ విజయాన్ని ప్రశంసించారు, ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, దళానికి ఒక మైలురాయి భారతదేశ యూనిఫాం సేవల్లో మహిళల అభివృద్ధి చెందుతున్న పాత్రకు శక్తివంతమైన చిహ్నంగా ప్రశంసించారు అభివర్ణించారు.రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలోని చక్ గ్రామంలోని నిరాడంబరమైన పరిసరాల్లో పెరిగిన గీత, గ్రామీణ భారతదేశం నుండి ప్రపంచంలోని అగ్రస్థానానికి చేరుకున్న ప్రయాణం పట్టుదల మరియు ఉద్దేశ్యానికి నిదర్శనం.నలుగురు అక్కాచెల్లెళ్ల కుటుంబంలో జన్మించిన ఆమెకు చిన్నప్పటి నుంచీ స్టీరియోటైప్‌లను తొలగించి తనకంటూ ఒక మార్గాన్ని ఏర్పరచుకోవాలనే కోరిక ఉండేది. కళాశాలలో చదువుతున్న కాలంలో ఆశాజనకమైన హాకీ క్రీడాకారిణిగా ఉన్న ఆమె కెరీర్ ముగింపు గాయం ఆమె క్రీడా ఆశయాలను తగ్గించింది - ఊహించని విధంగా పర్వతారోహణ అనే కొత్త లక్ష్యానికి తలుపులు తెరిచిన ఎదురుదెబ్బ.గీత 2011లో సిఐఎస్ఎఫ్ లో చేరింది, అక్కడ పర్వతారోహణ అనేది పెద్దగా అందుబాటులో లేని రంగం అని ఆమె భావించింది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, 2015లో ఔలిలోని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ శిక్షణా సంస్థలో ప్రాథమిక పర్వతారోహణ కోర్సులో చేరింది, ఆమె బ్యాచ్‌లోని ఏకైక మహిళ ఆమె. ఆమె అభిరుచి మరియు ప్రతిభ ఆమెను 2017లో అడ్వాన్స్‌డ్ కోర్సు పూర్తి చేయడానికి దారితీసింది - అలా చేసిన మొదటి సిఐఎస్ఎఫ్ సిబ్బందిగా నిలిచింది.ఆమె పెరుగుతున్న పర్వతారోహణ రెజ్యూమ్‌లో కొద్దిమంది మాత్రమే సాధించగల విజయాలు ఉన్నాయి. 2019లో, ఉత్తరాఖండ్‌లోని మౌంట్ సతోపంత్ (7,075 మీ) మరియు నేపాల్‌లోని మౌంట్ లోబుచే (6,119 మీ) రెండింటినీ అధిరోహించిన సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ నుండి ఆమె మొదటి మహిళగా నిలిచింది.సాంకేతిక కారణాల వల్ల 2021లో చేపట్టాల్సిన ఎవరెస్ట్ యాత్ర రద్దు అయిన తర్వాత, గీత తన దృష్టిని కొత్త సవాలుపై పెట్టుకుంది: కఠినమైన "సెవెన్ సమ్మిట్స్" - ప్రతి ఖండంలోని ఎత్తైన శిఖరాన్ని అధిరోహించడం.2021 మరియు 2022 మధ్య, ఆమె వాటిలో నాలుగు పర్వతాలను విజయవంతంగా అధిరోహించింది: ఆస్ట్రేలియాలోని మౌంట్ కోస్సియుస్కో (2,228 మీ), రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీ), టాంజానియాలోని మౌంట్ కిలిమంజారో (5,895 మీ) మరియు అర్జెంటీనాలోని మౌంట్ అకాన్కాగువా (6,961 మీ) ం కేవలం ఆరు నెలల 27 రోజుల్లో ఈ ఘనతను పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన భారతీయ మహిళగా నిలిచింది.స్వదేశానికి తిరిగి వచ్చిన ఆమె, లడఖ్‌లోని మారుమూల రుప్షు ప్రాంతంలో కేవలం మూడు రోజుల్లో ఐదు శిఖరాలను - మూడు 6,000 మీటర్ల కంటే ఎక్కువ మరియు రెండు 5,000 మీటర్ల కంటే ఎక్కువ - అధిరోహించడం ద్వారా ఒక అద్భుతమైన రికార్డును నెలకొల్పింది.గీత తన అద్భుతమైన విజయాలకు గాను ఢిల్లీ మహిళా కమిషన్ ద్వారా 2023 అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డు మరియు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ద్వారా 2023 "గివింగ్ వింగ్స్ టు డ్రీమ్స్ అవార్డు" వంటి అనేక అవార్డులను అందుకుంది. ఆమె చారిత్రాత్మక ఎవరెస్ట్ శిఖరాగ్ర సమావేశం వ్యక్తిగత మైలురాయి కంటే ఎక్కువ - ఇది కార్యాచరణకు పిలుపు మరియు ప్రేరణ యొక్క మూలం. ఆమె ఘనతతో ఇప్పుడు 2026 లో ఎవరెస్ట్ కు తన మొదటి పూర్తి పర్వతారోహణ బృందాన్ని పంపాలని యోచిస్తోంది.

# ఎన్ టి పి సి సిఎండి నియామకంలో..

## స్తబ్దత జూలై తో ముగుస్తున్న సీఎండీ పదవీకాలం.. గురుదీప్ సింగ్ పదవీకాలం పొడిగిస్తారా!!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశంలోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టిపిసి లిమిటెడ్ కొత్త చైర్మన్ నియామకంలో స్తబ్దత నెలకొంది. ప్రస్తుతం ఉన్న సీఎన్ఎంటి గురుదీప్ సింగ్ పదవీకాలం జూలై నెలలో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఎండీ నియామకం కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. మేనేజింగ్ డైరెక్టర్ పదవికి 12 మంది అభ్యర్థులలో ఎవరూ సరిపోరని పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ సెలక్షన్ బోర్డు గుర్తించింది మరియు సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీతో సహా ఎంపికలను పరిశీలించాలని విద్యుత్ మంత్రిత్వ శాఖను కోరింది.ం12 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసిన తర్వాత, ప్రభుత్వ రంగ కంపెనీల హెడ్‌హంటర్ తదుపరి సీఎండీని ఎంపిక చేయడానికి బుధవారం సమావేశమయ్యారు. "బోర్డు ఈ పదవికి ఏ అభ్యర్థినీ సిఫార్సు చేయలేదు మరియు సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీ లేదా సమర్థ అధికారం ఆమోదంతో సముచితంగా భావించే ఎంపిక కోసం తగిన తదుపరి చర్యను ఎంచుకోవాలని పరిపాలనా మంత్రిత్వ శాఖ/విభాగానికి సూచించింది" అని పి ఎస్ ఇ బి నుండి ఒక నోటిఫికేషన్ తెలిపింది. ఇంటర్వ్యూ చేయబడిన అభ్యర్థులలో ముగ్గురు ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు - శివం శ్రీవాస్తవ, డైరెక్టర్ (ఇంధనం)బీ రవీంద్ర కుమార్, డైరెక్టర్ (ఆపరేషన్స్)బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాశ్వతం. ఎన్టిపిసి నుండి డిప్యుటేషన్‌పై గుజరాత్ స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సోమ్స్ బంద్యోపాధ్యాయ కూడా ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. ఇతర అభ్యర్థులు టి హెచ్ డి సి ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ (టెక్నికల్) భూపేందర్ గుప్తాబీ ఎంఎంటీసీ లిమిటెడ్ డైరెక్టర్ (ఫైనాన్స్) కపిల్ కుమార్ గుప్తాబీ కోల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ (మార్కెటింగ్) ముఖేష్ చౌదరిబీ కంటైనర్ కార్ప్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్ మరియు సర్వీసెస్) అజిత్ కుమార్ పాండాబీ ఆర్ ఇ సి పవర్ డెవలప్‌మెంట్ %ం% కన్సల్టెన్సీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తంగరహన్ సుబాష్ చంద్రిరా బోష్‌బీ పవర్ గ్రిడ్ కార్ప్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆస్తి నిర్వహణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజిల్ శ్రీవాస్తవబీ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝూబీ మరియు మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అభయ్ అరుణ్ హార్నే. ప్రస్తుత సిఎండి గుర్దీప్ సింగ్ పదవీకాలం జూలై 31తో ముగుస్తుంది. పి ఎస్ సి ఐ బి తదుపరి సిఎండిని ఎంపిక చేయలేకపోవడంతో, ఇది చాలా కాలం పట్టే ప్రక్రియ కావచ్చు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ కంపెనీల నుండి ఎగ్జిక్యూటివ్‌లు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, దరఖాస్తుదారుల నుండి అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూ చేసిన తర్వాత, పి ఎస్ సి బి సిఫార్సు చేసిన పేరును క్యాబినెట్ నియామకాల కమిటీ )కి పంపుతుంది, ఇది నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుంది. సాధారణంగా, పి ఎస్ సి బి ఏ అభ్యర్థినీ సిఫార్సు చేయనప్పుడు, సంబంధిత మంత్రిత్వ శాఖ ఒక



శోధన మరియు ఎంపిక కమిటీని ఏర్పాటు చేస్తుంది, ఇది మళ్ళీ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీఎం డి గురు దీప్ సింగ్ ను మరో రెండేళ్ల పాటు కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.

# బాలిక సాధికారికత శిక్షణ కార్యక్రమంలో మంచి స్పర్శ చెడ్డ స్పర్శ అనే అంశంపై అవగాహన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 6న ప్రారంభమైన ఎన్టిపిసి ఆధ్వర్యంలో జరుగుతున్న బాలికా సాధికారత శిక్షణ శిబిరంలో గురువారం మంచి స్పర్శ చెడ్డ స్పర్శ అనే అంశంపై బాలికలకు అవగాహన తరగతులు నిర్వహించారు. గత 16 రోజులుగా వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఎన్టిపిసి రామగుండం తన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాలికా సాధికారత మిషన్ (జెమ్)-2025 ను ప్రారంభించింది, ఇది సమీప గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల నుండి యువతులను సాధికారపరచడం లక్ష్యంగా 28 రోజుల పరివర్తనాత్మక రెసిడెన్షియల్ వర్క్‌షాప్. మే 6, 2025న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత నాయకత్వంలో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, విద్య మరియు సాధికారత ద్వారా సామాజిక పరివర్తనకు ఎన్టీపీసీ నిబద్ధతకు నిదర్శనం.దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత, ఆమె అంకితభావంతో కూడిన బృందంతో కలిసి, కేవలం సేవలను అందించడం కంటే ఎక్కువగా కృషి చేస్తారు - వారు ఇంటి వెచ్చదనం మరియు ఆప్యాయతను ప్రతిబింబించే పోషణ వాతావరణాన్ని సృష్టిస్తారు. వారి సమగ్ర విధానంలో పోషకమైన భోజనం నిర్ధారించడం, నిష్కళంకమైన పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం మరియు సుసంపన్నమైన సహ-పాఠ్య కార్యకలాపాలను నిర్వహించడం వంటివి ఉంటాయి. విద్యార్థులు ఇంటి నుండి దూరంగా ఉన్నప్పుడు ఎదుర్కొనే భావోద్వేగ సవాళ్లను గుర్తించి, వారు మద్దతు మరియు శ్రద్ధగల వాతావరణాన్ని అందించడానికి ప్రయత్నిస్తారు, విద్యార్థులు తమ కొత్త పరిసరాలలో ప్రేమించబడతారని మరియు విలువైనవారని భావించడానికి సహాయపడుతుంది.ఈ సంవత్సరం, 120 మంది తెలివైన మరియు అర్హులైన బాలికలను ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి ఎంపిక



చేశారు, ఇది వారి విద్యా, శారీరక మరియు భావోద్వేగ శ్రేయస్సును పెంపొందించడానికి రూపొందించబడిన సమగ్ర పాఠ్యాంశాలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఇవి ఉన్నాయి:విద్యా మద్దతు: ఇంగ్లీష్ మరియు హిందీ వ్యాకరణం, గణితం, సైన్స్ మరియు కంప్యూటర్ అక్షరాస్యత. నైపుణ్యాభివృద్ధి జీవన నైపుణ్యాల శిక్షణ, నాయకత్వ కార్యకలాపాలు మరియు వ్యక్తిత్వ వికాసం.సృజనాత్మక వ్యక్తీకరణ: నృత్యం, నాటకం, కళ మరియు ఇతర సహ-పాఠ్యాంశాలుకరాటే ద్వారా శారీరక విశ్వాసం ఆత్మరక్షణ శిక్షణ.ఋతు పరిశుభ్రత, పోషకాహారం, కంటి భద్రత, అగ్ని భద్రత మరియు 'మంచి స్పర్శ, చెడు స్పర్శ' అనే భావనపై ఆరోగ్యం మరియు భద్రత అవగాహన సెషన్లు.'మంచి స్పర్శ, చెడు స్పర్శ' అనే కీలకమైన అంశాన్ని ప్రస్తావించిన అద్భుతమైన సెషన్‌లలో ఒకటి మే 22న జరిగింది. ఈ సెషన్ బాలికలకు వ్యక్తిగత సరిహద్దులు మరియు భద్రత గురించి అవగాహన కల్పించడం, వివిధ పరిస్థితులను గుర్తించి తగిన విధంగా స్పందించడానికి వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఇతర ముఖ్యమైన సెషన్‌లు చేర్చబడ్డాయిరుతుక్రమ పరిశుభ్రత. ధన్వంత్రి ఆసుపత్రిలోని గైనకాలజిస్ట్ రుతుక్రమ ఆరోగ్యం మరియు పరిశుభ్రత పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు.స్మార్ట్ లెర్నింగ్: ఈ సెషన్ విద్యా పనితీరును మెరుగుపరచడానికి ప్రభావవంతమైన అభ్యాస వ్యూహాలపై నొక్కి చెప్పింది.సివిల్ సర్వీసెస్ ప్రిపరేషన్. ఈ సెషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధం కావడంపై మార్గదర్శకత్వం అందించింది, ప్రతిష్టాత్మకమైన కెరీర్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి బాలికలను ప్రేరేపించింది. బాలికల ఆత్మవిశ్వాసం మరియు ఆకాంక్షలను పెంచడానికి ఎన్టిపిసి యొక్క ప్రేరణాత్మక చర్చల అధికారులు కూడా సెషన్లను నిర్వహించారు.పోషకాహారం మరియు ఆరోగ్యం: ధన్వంతి ఆసుపత్రి శిశువైద్యుడు మొత్తం ఆరోగ్యానికి సమతుల్య పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కంటి భద్రత: బాలికలకు కంటి రక్షణ ఎలా నేర్పిస్తూ, కంటి భద్రతపై ఒక సెషన్ నిర్వహించబడింది. అగ్నిమాపక భద్రత: అగ్ని ప్రమాదాలు మరియు భద్రతా చర్యల గురించి బాలికలకు అవగాహన కల్పించడానికి అగ్నిమాపక భద్రతా విభాగం ఒక సెషన్ నిర్వహించింది.

# రైతులు ముందస్తు సాగుకు సన్నద్ధం అవ్వాలి



### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### ప్రకృతి వైపరీత్యాల తో కలిగే పంట నష్టాలను తగ్గించాలి
### సాగు సమయాల్లో పాటించాల్సిన మార్పుల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మే -22 అక్షరం న్యూస్**

జిల్లాలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు ముందస్తు పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలని , ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సాధారణంగా వానాకాలం పంట జూన్ నుండి అక్టోబర్ వరకు,యాసంగి పంట నవంబర్ నుండి మార్చ్ వరకు ఉంటుందని,కాల క్రమేణా వానాకాలం పంట నవంబర్ వరకు, యాసంగి పంట మే మొదటి వారము వరకు పొడగింపబడుతున్నాయని, దీని వలన రైతులు చాలా నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. గతంలోనూ, ఇటీవల యాసంగి లోనూ ఈదురు గాలులు, అకాల, భారీ వర్షాలు, వడగళ్ళ వానలతో వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు, పండ్ల తోటలకు,వేరు వేరు దశలలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు.తెలంగాణలో సాధారణంగా వడగండ్ల వానలు ఏప్రిల్ మాసం నుండి కురుస్తూ ఉంటాయని ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వడగండ్ల వానలను, భారీ వర్షాలను తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా వరి పంట ముందస్తు సాగుకు రైతులు సిద్ధమవ్వాలని అన్నారు. వానా కాలం వరి పంట సాగును ముందస్తుగా చేపట్టడం వలన పంటను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారం లోపు కోతలు జరుగుతాయని, అలాగే యాసంగి వరి నారును నవంబర్ 15 నుండి 20 కల్లా సిద్ధం చేసుకుంటే, పంటను మార్చి 3వ వారం నుండి ఏప్రిల్ మొదటి వారాని కల్లా కోసుకోవచ్చని అన్నారు. 140 రో జుల అంతకన్నా ఎక్కువ దీర్ఘకాలిక పంటలకు మే 25 నుండి జూన్ 10 మధ్యలో , 135 రోజుల పంట కాలం కలిగిన మధ్యకాలిక పంటలకు జూన్ 15 నుండి జూన్ 30 వరకు, 120 రోజుల పంట కాలం కలిగిన పంటలకు జూలై 15%ష్ట% వరకు నార్లు పోసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వానాకాలం లో దీర్ఘకాలిక రకాలను సాగు చేయాలనుకునే రైతులు రోహిణి కార్తె లో అంటే మే ఆఖరి వారము లో నారు పోస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని, జూన్ మొదటి / రెండవ వారము దాటి నార్లు పోస్తే పూత సమయం లో చలి వలన గొలుసు పూర్తిగా బయటకు రాక గింజ నల్ల పడటం, వర్షాల వలన దిగుబడి తగ్గే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. వానాకాలం పంట కోతను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వా రంలోపు పూర్తి చేయడం, యాసంగి నారు నవంబర్ 15 నుంచి 30 మధ్య సిద్ధం చేసుకోవడం ద్వారా చలి వాతావరణాన్ని తప్పించుకోవడం జరుగుతుందని అన్నారు. యాసంగి లో అనురాధ కార్తె లో అంటే నవంబర్ 20 నుండి డిసెంబర్ 2 వరకు యాసంగి వరి నార్లు పోసుకోవాలని , తద్వారా ఏప్రిల్ మొదటి వారము లోపు కోతలను ముగించు కోవచ్చని అన్నారు.అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు సాగు ముందుకు రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## శిక్షణ శిబిరన్ని సందర్శించిన స్టేట్ అబ్జర్వర్ ఎన్ వి దుర్గాప్రసాద్



**జ్యోతి నగర్ ఎన్ టి పి స మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి లోమూడు రోజులుగా కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్, పాఠశాల నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, క్లాస్ రూమ్ ఆక్టివ్ లెర్నింగ్ అనే అంశంపై పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల కు చెందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కే జి బి వి స్పెసల్ ఆఫీసర్స్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు..ఈ కార్యక్రమనికి గురువారం స్టేట్ అబ్జర్వర్ ఎన్ వి దుర్గాప్రసాద్ పాల్గొని,పాఠశాల నిర్వహణ నైపుణ్యలు అలవార్చుకోవాలని,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలని,సబ్జెక్టు లో అభ్యసన ఫలితాలు సాధించేలా, విద్యావ్యవస్థలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా భోధన క్లాస్ రూం ఆక్టివ్ లెర్నింగ్ జరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జి జయరాజు,మండల విద్యాధికారి చంద్రయ్య,రిసోర్స్ పర్సన్ లు ఆగయ్య, రాగమయి, భవాని, పురుషోత్తం,టెక్నికల్ పర్సన్ దినేష్, సి అర్ పి వెంకటేష్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ కుటుంబానికి సిఐటియు ఆర్థిక సహాయం



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా మే 22 అక్షరం న్యూస్బీ**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబానికి కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతి పల్లి గ్రామంలో తన ఇంటి వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గురువారం 32,600/ రూపాయల ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, సింగరేణి గని కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పర్స సత్యనారాయణ 10వ వర్ధంతిని పురస్కరించుకొని సేవ కార్యక్రమంలో భాగంగా కార్మికులు, ఉద్యోగుల నుండి సేకరించిన నిధిని ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా బందెల రాజశేఖర్ కి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,,, బందెల రాజశేఖర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, అనంతరం కార్మిక వర్గ దినపత్రికలైన ప్రజాశక్తి నవ తెలంగాణ లో సుదీర్ఘకాలం పాత్రికేయునిగా పనిచేశారని, ఇలాంటి కామ్రేడ్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహకారం అందించడం బాధ్యతగా భావించా మని, సిఐటియు కార్మిక వర్గ పోరాటాలు, ఉద్యమాలు తోపాటు ఇలాంటి ఆపదలు సంభవించినప్పుడు తనవంతుగా సహాయ సహకారాలు అందించే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సిఐటియు జిల్లా కమిటీ చేసిన ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, మెండే శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు యం, రామాచారి, సిపెల్లి రవీందర్, నాయకులు మేదరి సారయ్య, ఆరేపల్లి రాజమౌళి, ఎం, ఏ గౌస్ఉద్దీన్, అంబాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ లోని భక్తాఆంజనేయ స్వామి దేవాలయం ఆలయం లో, గురు వారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు.హన్మజ్జ యంతి పురస్కరించుకొని ఉదయం 5.45 గంటలకు శ్రీ భక్తా అంజనేయ స్వామి వారికీ నవ కలష స్నపనం ((పంచా మృతాలు, పండ్ల రసాల తొ అభిషేకనిర్వ హించారు.తదుపరి, హారతి, తీర్థ, ప్రసాదాలు. ఉదయం 10.30గంటలకు 11సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం, 12.45గంటలకు అన్నప్రసాదం (బిక్ష) జరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అనేకమంది భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ప్రాదాన్యత రంగాలలో రుణాల పంపిణీ మరింత పెంచాలి
### డిజిటల్ గ్రామాల తయారీకి సమగ్ర కార్యాచరణ రూపొందించాలి
### బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మే -22 అక్షరం న్యూస్**



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ.లి గత సంవత్సరంతో పోలిస్తే ఇంటి రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రుణాల పంపిణీ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ సమీక్షించి ప్రాధాన్యత రంగాలలో బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని అందులో పూర్తి స్థాయిలో ప్రజలు డిజిటల్ లావాదేవీలు వినియోగించేలా చూడాలని, ప్రభుత్వం తరుపున అందే పథకాలు కూడా ఆన్ లైన్ లో లబ్ధిదారులకు అందాలని అన్నారు. డిజిటల్ గ్రామాల తయారీకి సమగ్ర కార్యాచరణ 15 రోజులలో సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.024-25 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1358 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యం చేరుకున్నామని, ఇదే దిశగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పెట్టుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు వ్యవసాయ టర్మ్ రుణాల లక్ష్యాల సాధనలో వెనుకబడిందని, ఈ సంవత్సరం మెరుగ్గా రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2024-25 లో 1364 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 951 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 844 స్వశక్తి సంఘాలకు 469 కోట్ల 37 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. మరో 2 నెలలో వి హబ్ కూడా అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలపై
# అవగాహన కలిగి ఉండాలి



### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి
### నూతనంగా ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, మే -22 అక్షరం న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాల పై మహిళ సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ద

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం క్రింద ప్రతి సంవత్సరం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు రాణించాలని కలెక్టర్ సూచించారు. మహిళల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు పథకాల పై వివరాలతో కూడిన బుక్ లెట్ అందించామని అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఎస్సి సబ్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వం అందించే పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ వంటి వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక యూనిట్ స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖ లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాల రూపకల్పన పై ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంచుకోని, వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. త్వరలో మండల స్థాయిలో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, డి డబ్ల్యు ఓ, వేణుగోపాల్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, డి ఎం - హెచ్. ఓ .డా. అన్న ప్రసన్న కుమారి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి మే -22 అక్షరం న్యూస్**

హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కెసుల పై ఆధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని లో ఒక మహిళను, ఆమె పిల్లలను 3 సంవత్సరాల పాటు అక్రమంగా నిర్బంధించిన మెస్త్రీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గోదావరిఖని ఏసిపి ని ఆదేశించారు.ప్రస్తుతం ప్రతినెల దాదాపు 20 మంది మహిళలు సఖి సెంటర్ ను ఆశ్రయిస్తున్నారని , గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి , సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి టౌన్ మే 22 అక్షరం న్యూస్**

పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మల్యాల కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే పెద్దపెల్లి అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణరావును వేదమంత్రాలతో ఆశీర్వాదించారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, దుగ్యల సంతోష్ రావు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పోల్సని సునీల్ రావు మరియు పెద్దపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తునికీ ఆకు బస్తాల లోడింగ్ డీసీఎంలకు పేపర్స్ సరిగా లేక

## లారీని నిలిపివేసిన ఎఫ్ డీ ఓ

### పెప్పర్ లేకుండా లోడింగ్ చేయిస్తూన అధికారులు



**మహబూబాబాద్ జిల్లా గంగారం మే22(అక్షరం న్యూస్)**

ఉమ్మడి మండలాల్లో ఇటీవల కొత్తగూడ మండలం ఓటాయి ప్రాంతం లో అక్రమంగా, పేపర్స్ లేకుండా తరలిస్తున్న తునికాకు బస్తాల డీసీఎం లని అటవీ శాఖ వారు పట్టుకున్న విషయం విధితమే గంగారం మండలం పొనుగొండ్ల లో నుండి భర్తీ లారీ వస్తుండగా ఎఫ్ డీ ఓ కు ఎదురు పడగ కాగితాలు అడగగా డ్రైవర్ పోతలేని సమాధానం ఇవ్వడంతో అట్టి లారీని గంగారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద నిలిపి వేశారు. వివరణ కోసం సదరు అటవీ అధికారులకు ఫోన్ చేస్తే అందుబాటు లేరు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుండె పోటుతో ఫొటో గ్రాఫర్ మృతి

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే 22(అక్షరం న్యూస్)**



గంగారం మండలం లోని తిరుమలగండిలో యువకుడి మృతి తో విషాదం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు తిరుమల గండి గ్రామానికి చెందిన భాను(పసాద్ ఫోటోగ్రాఫర్ గా చేస్తున్నాడు బుధవారం ఆకస్మికంగా గుండె పోటు రావడంతో మృతి చెందాడు గతంలో కొత్త గూడ మండలం కేంద్రము లో ఫోటో స్టూడియో నిర్వహించారు భాను (పసాద్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు

## బదిలీ పై వెళ్తున్న ఏసీపీ రాఘవేంద్ర రావు, ఇన్స్పెక్టర్ ప్రేమ్ లకు ఘన వీడ్కోలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏసీపీ గా సేవలందించిన ఏసీపీ రాఘవేంద్ర రావు ఇటీవల ఏసీపీ, ఎస్సార్ నగర్, హైదరాబాద్ సిటీ, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, కొమురం భీమ్,ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీపీ పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసీపీ రాఘవేంద్ర రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ కి శాలువా కప్పి, మెమెంటో అందిస్తూ విధుల పట్ల వారి యొక్క అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో వారు నిర్వర్తించిన విధులను సీపీ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపి అడ్మిన్ సి. రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్‌లో బ్లూ ఓసియన్ ఆఫీస్ ఓపెనింగ్‌లో పాల్గొన్న..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా

**కొండాపూర్ మే 22 అక్షరం న్యూస్**



కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో బ్లూ ఓసియన్ ఆఫీస్ ఓపెనింగ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, బ్లూ ఓసియన్ సీఈఓ మహమ్మద్ మొయినుద్దీన్. ఈ సందర్భంగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ బ్లూ ఓసియన్ వారు కొత్తగా పాస్ పోర్ట్/ వీసా, ఆన్లైన్ ఫ్లైట్ టికెట్స్, ట్రైన్ టికెట్స్, బస్ టికెట్స్ తదితర సేవలు అందించడానికి వారు కాలనీలో ఆఫీస్ పెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని, ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వీరి దగ్గరికి వెళ్లి వీసా కు అప్లై చేసుకోవచ్చని అదేవిధంగా ఇతర సేవలు ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, త్రిలోక్ రామ్, శ్రీనివాస్ చౌదరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంబాల కేశవరావు బూటకపు

# ఎన్ కౌంటర్‌పై విచారణ జరిపించాలి

### బస్టర్ అడవుల్లో కేంద్ర పార మిలిటరీ వెనక్కి పిలవాలి కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలి

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్




**పెద్దపల్లి టౌన్ మే 22 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు బూటకపు ఎన్ కౌంటర్ ను నిరసిస్తూ బూటకపు ఎన్ కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ తో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ రాజ్యాంగంలో జీవించే హక్కు పొందుపరిచి ఉన్నప్పటికీ భారత ప్రభుత్వం దండకారణ్య%శీ% తో పాటు చత్తీస్ ఘడ్ అడవుల్లో కేంద్ర పారా మిలిటరీ బలగాలు డి ఆర్ జి బలగాలు అడవిలో శోధన ఆపరేషన్ కగార్ తో ఎన్ కౌంటర్ లతో అడవుల్లో జీవించే ఆదివాసిలను మావోయిస్టుల పేర ఎన్కౌంటర్ చేయడం జీవించే హక్కు కాలరా య డమేనని అన్నారు కేంద్ర ప్రభుత్వమే 2026 మార్చ్ నాటికి మావోయిస్టు విముక్తి భారత్ పేరుతో ఎన్కౌంటర్లను ప్రోత్సహిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను స్వేచ్ఛగా జీవించే హక్కును కాల రాస్తుందని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 27 మంది చనిపోవడం ఎన్కౌంటర్ పై పలు అనుమానాలు వ్యక్త అవుతున్నాయని అన్నారు 2024 జనవరి 1 నుండి ఇప్పటివరకూ 525 మందిని ఎన్ కౌంటర్ లతో హత్య చేయడం హేమమైన చర్య అని ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంభాల కేశవ రావు బూటకపు ఎన్ కౌంటర్ సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో కన్వీనర్ మార్వాడీ సుదర్శన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంభాల కేశవ రావు బూటకపు ఎన్ కౌంటర్ సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ చే న్యాయ విచారణ జరిపించాలని ఆదివాసీ ప్రాంతాల్లో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని కోరారు ఈ కార్యక్రమం లో విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పౌరహక్కుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి పౌరహక్కుల సంఘం సహాయ కార్యదర్శి రెడ్డిరాజుల సంపత్ సిపిఎల్సి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్ సిపిఎల్సి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల సుచరిత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ల బాపు పౌరహక్కుల సంఘం ఈసీ సభ్యులు బండారి రాజలింగు శ్రీపతి రాజగోపాల్, ప్రజా సంఘాల నాయకులు బండి శంకర్ మంచినీళ్ళ లింగన్న పాల్గొన్నారు.

## సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 34 మందికిపైగా మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండించండి..!!

### ...సిపియుఎస్ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రమేష్

**పెద్దపల్లి టౌన్ మే 22 అక్షరం న్యూస్**

గత సంవత్సర కాలంగా మధ్యభారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నది.ఈరోజు 21/05/2025న చత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మాడ్లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ తో పాటు 34 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదేపదే కోరింది.ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలనీ మేధావులు ప్రజాస్వామికవాదులు మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అయినా కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పైగా మధ్యభారతంలో నరమేధాన్ని తీవ్రతరం చేసింది.

రోజు ఈ దేశ పౌరులను మావోయిస్టుల పేరుతో హత్య చేస్తూ పోతుంది. అడవుల నుండి మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలను ఖాళీ చేయించి అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి పారామిలిటరీ బలగాలను వెనుకకు రప్పించాలనీ ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలనీ,ఈరోజు బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు మరియు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సిపియుఎస్ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నాము.




# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం...

### కుందూరు శ్రీనివాస్ రెడ్డి, లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.గడిచిన 12సంవత్సరాలుగా రామగుండం ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘంలోని లారీలకు బసంత్ నగర్లోని టోల్ గేట్ నిర్వాహకులు అసంబద్ధంగా రూ.759/- రూపాయలు వసూలు చేస్తున్న విషయాన్ని సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లగా, వారి సూచన మేరకు గడిచిన అయిదు రోజుల క్రితం టోల్ గేట్ వద్ద లారీ యజమానులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించగా హెచ్ కె ఆర్ యాజమాన్యం దిగి వచ్చి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో చర్చలు జరుపగా, బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు రూ.152/- మాత్రమే వసూలు చేయాలని ఒప్పందం జరిగింది.లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేసినందుకు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి మాట్లాడుతూ,రామగుండం ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ గెలిచిన మొదలు నేటి వరకు లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అందులో భాగంగా %=+%-2 పరిధిలోని ఫెజ్-2 నుండి లైన్ లారీలకు బొగ్గు లోడింగు ఇప్పించడంతో పాటు,పెద్దపల్లి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల్లోని వడ్లను కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుల వరకు రవాణా చేసే టెండరును రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘంనకు ఇప్పించేలా కృషి చేయడంతో పాటు నేడుబసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు దాదాపుగా 600రూపాయలు ఆదా అయ్యేలా కృషి చేసిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ కే సాధ్యమయిందని,వారికి కృతజ్ఞతగా పాలాభిషేకం చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి వెంటే మా సంఘం ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్, ఎండీ. ముస్తఫా, తిరుపతి,కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, వంశీ, లారీ యజమానులు పాండు రంగా రావు, అమ్ము, ప్రభాకర్ రెడ్డి, రెడ్డి, శివరాత్రి శ్రీనివాస్, లతో పాటు అధిక సంఖ్యలో సంఘం సభ్యులు, యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

# నిబంధనలు తుంగలో తొక్కి చెట్లు కూల్చేశారు..

## జంతుజాలం మనుగడను ప్రమాదంలో పడేశారు
## సుప్రీంకు కేంద్ర సాధికారిక కమిటీ నివేదిక



**న్యూఢిల్లీ:** కంచ గచ్చిబౌలిలోని 2374 ఎకరాల 2 గుంటల భూమికి ప్రాథమిక ఆధారాల ప్రకారం అటవీ ప్రాంత లక్షణాలున్నాయని.. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికారిక కమిటీ (సీఈసీ) తన నివేదికలో తెలిపింది. అయితే, దీనిపై తమ ఆదేశాల మేరకు ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న సమీక్ష పూర్తయిన తర్వాతే అంతిమ సిఫారసులను సమర్పించగలమని అందులో పేర్కొంది. ఈ భూములకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులనుంచి ఇంకా అనేక పత్రాలు, సమాచారం రావాల్సి ఉందని.. చదును చేసిన భూమి, మిగతా భూమి అటవీ ప్రాంతం క్రిందకు వస్తుందా అన్నదానిపై తుది నివేదిక సమర్పించేందుకు నాలుగు వారాల సమయం అవసరమని పేర్కొంది. చారిత్రక పత్రాలు, ఒప్పందాల ప్రకారం చూస్తే ఈ అటవీ భూమిహైదరాబాద్ యూనివర్సిటీదేనని ప్రాథమికంగా స్పష్టమవుతోందని (ప్రైమాఫేసీ) తెలిపింది. ప్రభుత్వం పారదర్శకత, నిజాయితీ లేకుండా టీజీఐఐసీకి ఈ భూమిని బదిలీ చేసిందని కమిటీ అభిప్రాయపడింది. క్రీడల అకాడమీ కోసం గతంలో ఒక సంస్థకు కేటాయించిన ఈ భూమిని టీజీఐఐసీకి ధారాదత్తం చేయడం ఎంవోయూ నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా పరిశీలించాలని తెలిపింది.ఆ ప్రాంత పర్యావరణ ప్రాధాన్యాన్ని సరిగా పరిశీలించకుండా బీకన్ ట్రస్టీ షిప్ లిమిటెడ్ అనే సంస్థకు భూమిని తాకట్టుపెట్టడం, రూ.పది వేల కోట్ల మేరకు బాండ్లు జారీ చేయాలని నిర్ణయించడం, అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించడం ఆందోళనకరమని సీఈసీ స్పష్టం చేసింది. అక్కడ వంద రకాల చెట్లను కూల్చి వేశారని, వేల సంవత్సరాల రాతి నిర్మాణాలను కుప్పకూల్చేశారని, అనేక జంతుజాలాల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చారని విమర్శించింది. అసలు డీపీఆర్ తయారు చేయకుండా, సరైన అనుమతులు లేకుండా ఆగమేఘాలపై టీజీఐఐసి భూమిని చదును చేయాలని ప్రయత్నించడం బాధ్యతాయుత పాలన క్రిందకు రాదని, సంస్థాగత స్వతంత్రత, పర్యావరణ జవాబుదారీకి విరుద్ధమని తీవ్రంగా విమర్శించింది. పర్యావరణ ఉల్లంఘనలు, యాజమాన్య అంశాలను పరిశీలించేందుకు ఒక స్వతంత్ర ఏజెన్సీ దర్యాప్తు అవసరమని, రాష్ట్ర ప్రభుత్వ అంతర్గత యంత్రాంగం ఈ దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిగేందుకు సరిపోదని తేల్చింది. యూనివర్సిటీకి కేటాయించిన భూమి కూడా 'కంచ అస్తబల్ పోరంబోక్ సర్కారీ'గా రికార్డుల్లోకెక్కిందని చెప్పిన కమిటీ.. సుప్రీంకు సమర్పించిన నివేదికలో ఎనిమిది కీలక సిఫారసులు చేసింది. అవేంటంటే.. సుప్రీం తదుపరి ఆదేశాలు జారీ చేసేంతవరకూ ఈ భూమిపై ఎలాంటి చర్యలూ తీసుకోరాదు. అటవీ ప్రాంతంలా ఉన్న భూమిని గుర్తించేందుకు అటవీ అధికారులు, వన్యప్రాణి నిపుణులు, పర్యావరణ వేత్తలు, ఐటీ, రిమోట్ సెన్సింగ్ నిపుణులు, సర్వే ఏజెన్సీలను కూడా చేర్చి నిపుణుల కమిటీని పునర్వ్యవస్థీకరించాలి. వన సంరక్షణ, సంవర్ధన చట్టం, 2023 ప్రకారం కచ్చితంగా, పర్యావరణపరంగా, సరైన వర్గీకరణ చేసేందుకు వీలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల గుర్తింపునకు వేర్వేరు ప్రమాణాలను అవలంబించేలా గౌరవ న్యాయస్థానం ఆదేశించాలి. టీజీఐఐసీ ఉద్దేశపూర్వకంగానే వాయు కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం 1981, జల కాలుష్య నివారణ చట్టం 1974 కింద అనుమతులకు దరఖాస్తు చేసుకుంది. పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్ 2006 కింద అనుమతి పొందకుండా తప్పించుకుంది. ఈ అంచనాను నిర్వహించడాన్ని, పర్యావరణ యాజమాన్య ప్రణాళికను రూపొందించడాన్ని తప్పించుకునేందుకే ఇదంతా చేసినట్లు కనపడుతోంది. అలా చేసినందుకు టీజీఐఐసీకి చెందిన సంబంధిత అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. టీజీఐఐసీకి అనుకూలంగా ఇచ్చిన అనుమతిని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెంటనే రద్దు చేయాలి.ఈ ప్రాంతంలోఉన్న గొప్ప జీవ వైవిధ్యం, వన్యప్రాణులు, పర్యావరణపరంగా ముఖ్యమైన చెరువులనుదృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ వి?శ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న మొత్తం భూమిని పర్యావరణపరంగా సున్నితమైన జోన్‌గా రక్షించే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సమగ్ర పర్యావరణ అంచనాను నిర్వహించేంతవరకూ తదుపరి క్లియరింగ్, అభివృద్ధి కార్యకలాపాలను నిరోధించాలి.13ఏ ఫారమ్‌లో తప్పుడు డిక్లరేషన్ ఇచ్చిన టీజీఐఐసీ అధికారులపైన.. పెద్ద ఎత్తున చెట్లను కూల్చివేసిన కాంట్రాక్టర్ డెల్టా గ్లోబల్ సర్వీసెసపైన గట్టి చర్యలు తీసుకోవాలి. వారు వాడిన యంత్రాలను స్వాధీనపరుచుకోవాలి.ప్రాథమికంగా ఈ భూమి హైదరాబాద్ యూనివర్సిటీ యాజమాన్యంలో ఉన్నట్టు కనపడుతోంది. అయితే ఈ భూమి యాజమాన్య స్థితిని తేల్చేందుకు చట్టపరమైన, పరిపాలనపరమైన సమగ్ర సమీక్ష జరగాల్సి ఉంది. వర్సిటీతో కుదుర్చుకున్న ఎంవోయూను దృష్టిలో పెట్టుకుని.. టీజీఐఐసి వాదనలు చెల్లుతాయా లేదా నిర్ధారించాలి.మరిన్ని ఆర్థికపరమైన, చట్టపరమైన సమస్యలు రాకుండా.. కోర్టు ఈ భూమి ఎవరిదో తేల్చేంతవరకూ.. టీజీఐఐసీ ఈ భూమిని తాకట్టు పెట్టకుండా, లీజుకు ఇవ్వకుండా, వాణిజ్య కార్యకలాపాలకు వినియోగించకుండా నిలిపివేయాలి.12 నెలల్లోగా జీహెచ్‌ఎంసీ మూసివేయాలని కూడా కమిటీ సూచించింది. ఈ భూమికి సంబంధించి అనేక తీవ్రమైన ఉల్లంఘనలు, ఆర్థిక అవకతవకలు జరిగిన రీత్యా.. అనుమతుల చట్టబద్ధత, థర్డ్ పార్టీ హక్కుల కల్పన, టీజీఐఐసీ అధికారుల పాత్రపై ఒక ప్రత్యేక ఏజెన్సీ ద్వారా స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కూడా కమిటీ అభిప్రాయపడింది.

టీజీఐఐసీ నిర్లక్ష్యం..టీజీఐఐసి మొదటి దశలో 122 ఎకరాల భూమిని అభివృద్ధి చేసే ప్రయత్నం చేసిందని సీఈసీ తెలిపింది. అందులో భాగంగా భారీ యంత్రాలను ఉపయోగించి చెట్లను కుప్పకూల్చివేశారని పేర్కొంది. తెలంగాణ జల, భూమి, వృక్షాల చట్టం, 2002 ప్రకారం.. ఒక వ్యక్తి తన భూమిలో మినహాయింపు పొందిన చెట్లను కూల్చి వేయాలంటే ఫారెస్ట్ డివిజనల్ అధికారికి 13 ఏ క్రింద అనుమతి కోరుతూ స్వీయ ధ్రువీకరణ ఇచ్చి, నిర్దిష్ట రుసుము కట్టి కూల్చివేసుకోవచ్చునని తెలిపింది. కానీ చిల్కూరు అటవీ రేంజ్ అధికారి ఆ ప్రాంతాన్ని తనిఖీ చేసినప్పుడు ఎలాంటి మినహాయింపు లేని 125 చెట్లను కూడా కూల్చివేసినట్లు తేలిందని.. దీనిపై కేసు కూడా నమోదు చేశారని, అక్కడున్న మూడు జేసీబీలను స్వాధీనం చేసుకున్నారని వివరించింది. ఈ పత్రాల ప్రకారం 1524 చెట్లను కూల్చివేయగా, అందులో 1399 చెట్లకు మినహాయింపు ఉన్నదని తెలిపింది. అలాగే.. అసలు ఎన్ని ఎకరాలను క్లియర్ చేశారో కూడా స్పష్టత లేదని, అధికారిక సమావేశంలో 122 ఎకరాలను క్లియర్ చేస్తున్నామని చెప్పిన టీజీఐఐసీ.. డీఎఫవోకు సమర్పించిన 13ఏ ఫారమ్‌లో మాత్రం 150 ఎకరాలని పేర్కొందని, పోలీసు శాఖకు పంపిన లేఖలో 400 ఎకరాలని వివరించిందని సీఈసీ వెల్లడించింది.ఆ ప్రాంతంలోని పర్యావరణ ప్రాముఖ్యం, సుసంపన్నమైన జీవ వైవిధ్యం గురించి టీజీఐఐసీకి ఎలాంటి పట్టింపూ లేదని విమర్శించింది. ఇక్కడ అత్యంత అరుదైన, పర్యావరణ పరమైన రాతినిర్మాణాలున్నాయని.. పుట్టగొడుగు శిల వంటి ప్రత్యేక నిర్మాణాలు కూడా ఉన్నాయని.. అవి ఏర్పడేందుకు భౌగోళిక ప్రక్రియ ద్వారా వేలాది సంవత్సరాలు పడుతుందని తెలిపింది. ఈ ప్రాంతపు సహజమైన వారసత్వ సంపదలో ఇది ముఖ్యమైన భాగమని పేర్కొంది. అవి సరీసృపాలు, పక్షులు, కీటకాలు, చిన్న క్షీరదాల వంటి వివిధ జంతు జాతులకు నిలయమని సీఈసీ తన నివేదికలో వివరించింది. అయితే ఇటీవల చదును చేసే ప్రక్రియలో భాగంగా ఇలాంటి ఎన్నో రాతి నిర్మాణాలను భారీ యంత్రాలతో నిర్లక్ష్యంగా కుప్పకూల్చి విధ్వంసం చేశారని.. దీని వల్ల పూడ్చలేని నష్టం జరిగిందని తెలిపింది. అనేక జంతుజాతుల మనుగడ ప్రమాదంలో పడడం మాత్రమే కాక పర్యావరణ సమతౌల్యం దెబ్బతిన్నదని వెల్లడించింది. ఈ భూముల్లో జింకలు, నెమళ్లు, సరీసృపాలు ఉన్నాయని.. పీకాక్ లేక్, గున్నేరు లేక్, గుంట్లకుంట, చిలుకల కుంట అనే నాలుగు చెరువులు ఉన్నాయని తెలిపింది.

# మందు బాబులకు షాక్.. మళ్లీ పెరగనున్న మద్యం ధరలు..?



హైదరాబాద్ : మందుబాబులకు షాకింగ్ న్యూస్.. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీప్ లిక్కర్ మినహాయించి.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు సమాచారం. ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

రెండు, మూడు విధానాల్లో లిక్కర్? ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఏయే విధానం ద్వారా ఎంత ఆదాయం ప్రభుత్వానికి పెరుగుతుందో కూడా ఆ నివేదికల్లో వెల్లడిస్తారు. అధికారులతో సమీక్షించిన తర్వాత మరింత లోతైన అధ్యయనం చేసి ధరలు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు రాబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన సంగతి తెలిసిందే. బీర్ల ధరలను 15 శాతం వరకు పెంచుకునేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. ఉత్పత్తిదారుల విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలను అధ్యయనం చేసిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

# ఆ పోస్ట్‌ను 2వేల మంది రీట్వీట్ చేశారు..

### వాళ్లందరిపై చర్య తీసుకుంటున్నారా..? : స్మితా సబర్వాల్



తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.


# దేశంలో తొలిసారి జైళ్లలో 'సెక్స్ రూమ్'లు..

### ఇక ఖైదీలు తమ భార్యలతో ఏకాంతంగా గడపొచ్చు



ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైళ్లోఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది.ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా (%ఎవత్‌తీఝశ్రీ ఖఎఎతీఱఝ%) ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైల్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

# కుమార్తె వివాహం.. భార్యతో కలిసి పుష్ప పాటకు డ్యాన్స్ చేసిన కేజ్రీవాల్..



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కూతురు హర్షిత వివాహంశుక్రవారం రాత్రి ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో ఘనంగా జరిగింది. హర్షిత తన స్నేహితుడు సంభవ్ జైన్‌ను కుటుంబ సభ్యుల సమక్షంలో మనువాడింది. అంతకు ముందు గురువారం రాత్రి వీరి ఎంగేజ్మెంట్ సెరిమొనీని కూడా నిర్వహించారు.ఈ వేడుకు సందర్భంగా కుటుంబ సభ్యులంతా సందడి చేశారు. ముఖ్యంగా కేజ్రీవాల్ తన భార్య సునీత తో కలిసి డ్యాన్స్ చేయడం విశేషం. అల్లు అర్జున్ నటించిన 'పుష్ప-2' చిత్రంలోని 'సూసేకీ' పాట హిందీ వెర్షన్‌కు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులేసి ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇక వివాహ వేడుకకు కేజ్రీవాల్ కుటుంబ సభ్యులతో పాటు పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ నేత మనీశ్ సిసోడియాలు తదితరులు హాజరయ్యారు. వేడుకలో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌తో ఆకట్టుకున్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: వేంసూరు రోడ్ – కొత్తూరు గ్రామ సమీపాన ఉన్నటువంటి శ్రీ కోదండ సీతారామ లక్ష్మణ సమేత మెట్టంజనేయ స్వామివారి జయంతి వేడుకలు, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు చైర్మన్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

## చెన్ను వారి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరంన్యూస్)

పెనుబల్లి: రాంచంద్రావు బంజర్ గ్రామం లో జరుగుతున్న చెన్ను వెంకటేశ్వరరావు, బేబి దుర్గ దంపతుల కుమారుని వివాహ వేడుక లో పాల్గొని పెళ్లి కుమారుడిని టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## షేక్ ఖలీల్ రెహమాన్ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు




సత్తుపల్లి రేజర్ల గ్రామం లో జరుగుతున్న షేక్ ఖలీల్ రెహమాన్ కుమార్తె వివాహ వేడుక లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు



ఖమ్మంస్టాఫ్ రిపోర్టర్ మే 22)( అక్షరంన్యూస్)

దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో పెనుబల్లి సత్యం – సత్యావతి దంపతుల కుమారుడు నరేష్ – దీవింద్ర ల పరిశుద్ధ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ , హై కోర్ట్ లాయర్ పెనుబల్లి రమేష్ తెలంగాణ ఉద్యమ నాయకులు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ మడకం రాజేష్ ఆలమూరు కామేశ్వరరావు తంగెళ్ల విశ్వనాథ్ సోయం వెంకటేష్ టెలికాం డైరెక్టర్ రామ్ లక్ష్మణ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం..

### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ధరణి చట్టాన్ని ప్రక్షాళన చేసి, ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజల్లో అవగాహన కు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ గ్రామం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు ధరనితో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశానని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసాములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సంబంధించి ఉన్నాయని, కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేస్ వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జూన్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల అన్ని సమస్యలు, రెండో విడత 28 మండలాల్లో సత్వర పరిష్కార సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సాగుయోగ్యమైన అసైన్డ్ భూముల్లో ఉన్న కడు పేదవారికి పట్టాలు ఇస్తామన్నారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతిచట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం గ్రామాలకు వస్తుందన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదవారికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే ఫైనల్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెంచు, చెంచు ఉపకులాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లోని గిరిజనులకు అదనంగా మరో 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు. పైలట్ గా ప్రతి మండలం నుండి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, 8 వేల ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇండ్లు ప్రారంభించిన వారికి మొదటి విడత పేమెంట్ అందజేశామన్నారు. ప్రతి సోమవారం పేమెంట్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 2 న కనీసం వేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామన్నారు.

లైసెన్స్ సర్వేయర్లకు నోటిఫికేషన్ ఇస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 50 పనిదినాల్లో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్ష పెట్టి, ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్డ్ సర్వేయర్ గా గుర్తిస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో 458 లైసెన్స్డ్ సర్వేయర్ కి దరఖాస్తు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, నిరుద్యోగ యువతకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు.

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారైని నియమిస్తామని మంత్రి తెలిపారు. గతంలో విఆర్వో, విఆర్ఏ లుగా పనిచేసిన వారి నుండి అప్షన్లు తీసికొని, వారికి ఈ నెల 27న పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారిని గ్రామ రెవెన్యూ అధికారిగా నియమిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా, వచ్చిన ఆదాయంతో అప్పులు కడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

# పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం..




### ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాల్లో పర్యటించి పలు రోడ్డు విస్తరణ, పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి, ముత్తగూడెం వద్ద రూ. 800 లక్షలతో తిరుమలాయపాలెం నుండి తాలేసు తాండ వరకు రోడ్డును రెండు వరసల రోడ్డు గా అభివృద్ధి, ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు, ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాలలో రూ. 13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు, రూ. 1400 లక్షలతో పొన్నెకల్ నుండి పిట్టలవారిగూడెం రోడ్డు, రెండు వరసల రోడ్డుగా అభివృద్ధి పనులకు, కాచిరాజుగూడెం వద్ద రూ. 1900 లక్షలతో చింతపల్లి నుండి కాచిరాజుగుడెం వరకు రోడ్డును రెండు వరసల రహదారిగా అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి, మంజూరు పత్రాలు అందజేశారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ మే, 21 (అక్షరంన్యూస్)

అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల వెంకటి వెంకటమ్మ దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ కావ్యాల వివాహం గురువారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది

ఈ వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం మాజీ వీడీసీ చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, యువ నాయకులు తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల మోహనరావు, గొడ్ల కిసింది, కొత్తపల్లి కృష్ణయ్య, గొడ్ల ప్రసాదు, రాకేష్ నరేష్ ఎస్సీ కాలనీ యువకులు కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి..





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి...
- జూన్ 2 కల్లా పైలట్ మండలంలో దరఖాస్తులన్నింటికి పరిష్కారం చూపాలి...
- ఎదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి...
- కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై సమీక్ష చేసిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా, 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. 420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా, మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ఇండ్లు కట్టుకొవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని, అర్హులైన మరొకరికి మంజూరు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి, లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు.

రెండో విడత క్రింద నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా, ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి, లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు. కడు పేదవారు, ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు.

భూ భారతి-2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు.

నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే, దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణ లు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూమి, భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు.

జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యలు విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు.

జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి, మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని, రిటైర్, ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని, శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు.

ఎదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దే%శీ%దుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీ లో 32 వార్డులు, 60 వేల జనాభా ఉందన్నారు. పారిశుధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు. వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన సిబ్బంది ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు, సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లో హనుమాన్ జయంతి రోజున భక్తులతో కలిసి పలు దేవాలయాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 22/ తల్లాడ ( అక్షరంన్యూస్)

తల్లాడ , గొల్లగూడెం రూట్లో గల గౌడ బజార్లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం, హనుమాన్ గుడి వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు ఆయనకు అందించారు. అంజనాపురం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్టా దయానంద్, అన్నదానంలో పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దివెల కృష్ణయ్య,శజిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము,కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి, మారెళ్ళ మల్లికార్జునరావు,పొన్నం కృష్ణయ్య, తుమ్మలపల్లి రమేష్,యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, అంజయ్య, ఎర్రి కృష్ణారావు, బుజ్జిబాబు, ఎక్కిరాల నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనుమాన్ భక్తబృందం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక.

**జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్ .**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 22/అక్షరం న్యూస్ -: ఈనెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో జరగనున్న టైసన్ కప్ ఓపెన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును గురువారం బాక్సింగ్ జిల్లా ప్యాట్రన్ యెర్రా కామేష్ ప్రకటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 1వ తేదీ నుండి స్థానిక ప్రగతి మైదానంలో జరుగుతున్న బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే బాక్సింగ్ పోటీలలో భాగంగా సబ్ జూనియర్స్ విభాగం నుండి గోనెల నిశాంత్ కుమార్, దాసరి హేమంత్,రాచకట్ల వినయ్,బొల్లోజు మహేశ్, ఆముదాల విజయ్ భాగ్యేష్ మరియు జూనియర్ విభాగం నుండి జిజుల అజిత్,జూనియర్ విభాగం నుండి గోనెల అక్షయ్ కుమార్ లను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈకార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా జనరల్ సెక్రటరీ వై. శివ సుబ్రమణ్యం,ఉపాధ్యక్షులు,నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్,పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీఉద్దిన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,యెర్రా ధనుంజయ్,సుహాష్ అద్వైత్,నున్న శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సాబీర్ పాష



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 22/అక్షరం న్యూస్ -

హనుమాన్ జయంతి సందర్భంగా రామవరం సి అర్ పి క్యాంపు లోని హనుమాన్ ఆలయం వద్ద కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా ప్రారంభించారు, ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ ఆలయ ప్రాంగణంలో కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఎంతో అభినందనీయం అని కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కంచర్ల జమలయ్య,పాటి మోహన్రావు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, మర్రి గోపికృష్ణ, సుధాకర్ రాజు, అశోక్, దిలీప్ గుప్తా, సందబోయిన శ్రీనివాస్, కుమార్, సతీష్, జాన్,ఏసు, చిన్న, మిల్కీ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ వాదాన్ని వ్యతిరేకించడం దేశద్రోహమే..

- కేంద్రమంత్రి సంజయ్ అసహనం ..
- తిరంగ్ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి ..
- బండి సంజయ్ ను కలిసి వినతిపత్రం సమర్పించిన కోటేశ్వరరావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరంన్యూస్)

జాతీయవాదాన్ని వ్యతిరికించడం కూడా దేశద్రోహంతో సమానమని కేంద్రమంత్రి బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జాతీయ వాదుల నేతృత్వంలో జరిగిన తిరంగ్ యాత్రను అన్యమతస్తులు అడ్డుకునేందుకు ప్రయత్నించిన విషయాన్ని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు నేతత్వంలో జిల్లా నేతలు గురువారం కరీంనగర్ లోని బండి సంజయ్ క్యాంపు కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆరోజు జరిగిన దాడి తీరుతను గురించి కోటేశ్వరరావు మంత్రికి వివరించారు. తొలుత పోలీసులతో వాగ్ వివాదానికి దిగిన నిందితులు చివరకు దాన్ని మతవాదం కిందికి తీసుకురావడం శోచనీయమని బండి సంజయ్ విమర్శించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై దేశద్రోహం కింద చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. బండి సంజయ్ ను కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ ప్రతాప్, ఇవి రమేష్, నున్న రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎస్సై రామారావు ని సన్మానించిన వైరా బిఆర్ఎస్ నేతలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రామారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వర రావు నూకల వాసు వైరా మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు జిల్లా మాజీ సభ్యులు లాల్ అహ్మద్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దిల రవి తదితరులు పాల్గొన్నారు

## చలో ఖమ్మం పోస్టర్ ఆవిష్కరించిన...ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

దమ్మపేట మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఛలో ఖమ్మం.....ఛలో ఛలోగిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్. కరపత్రాలు ఆవిష్కరించారు.తేది: 08.06.2025 ఆదివారం రోజున, సమయం: ఉదయం గం.11:00 ని. లకు, వేదిక:- ఐఎం ఏ హాల్, పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా, ఖమ్మం. ది.22.05.2025న దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామం సంఘ సమావేశంలో నంగారాభేరి %-% లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆవిష్కరణ చేసినారు. వారు మాట్లాడుతూ... తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన లికులగణనలో లంబాడీల జనాభా బహిర్గతంలి చేయాలి.లి??
గౌర్ బోలి భాషను అధికారికంగాలి గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి.

%ూ% ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి.ూ% ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి.ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ %+.ూ.వీం.చీశీ%.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా లిఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్లి అమలు చేయాలి.మైదాన ప్రాంతంలో ఎస్ టి (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ.టి.డి.ఏ. ఏర్పాటు

చేయాలి. నూతనంగా ఏర్పాటైన ఎస్టి తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి. ఎస్టి ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి.ఎస్టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.ఎస్టి లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంతుల్య నాయక్. రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరద్ నాయక్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్. అశ్వరావుపేట నియోజక వర్గం నాయకులు హనుమంతు నాయక్ కిరణ్ నాయక్ లోకేష్ నాయక్ గోపాల్ నాయక్ అభి నాయక్ చంద్ర నాయక్ రామారావు నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో హనుమజ్జయంతి ...

**ప్రత్యేక పూజలు , అభిషేకాలు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)ఖమ్మం శ్రీ ప్రభాత్ టాకీస్ రోడ్ రామాలయం ఎదురుగా ఉన్న భక్తాంజనేయ స్వామివారి దేవాలయం లో హనుమజ్జ యంతి సందర్భంగా భక్తాంజ నేయ స్వామివారికి ఉదయం 6 గంటలకు శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి విశేష ద్రవ్యములతో అభిషేకము , 8 గంటలకు విశేషాలంకరణ , మన్యసూక్త పారాయణం , 9 గంటలకు విశేష నాగవల్లి పుష్పార్చన , 9:30 గంటలకు మంగళహారతి , మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం , మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద వితరణ జరిగిందని



ఆలయం ప్రధాన అర్చకులు శ్రీ గట్టు హరీష్ శర్మ తెలిపారు . ఏసీపి రమణమూర్తి , వన్టౌన్ సిఐ కరుణాకర్ , ట్రాఫిక్ సీఐ పాల్గొని భక్తాంజనేయ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్ , సురేష్ , వంశీకృష్ణ , శ్రీకాంత్ , శ్రీనివాస్ , వసంత కుమార్ , దత్తు తదితరులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ పార్టీ న్యాయవాదుల పక్షపాతి...





**కొత్తగూడెం న్యాయవాదులతో ముఖాముఖి లో ఏనుగుల రాకేష్ రెడ్డి..**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 22/అక్షరం లీగల్ న్యూస్ - : బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





లీగల్ సెల్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు విచ్చేశారు. అనంతరం సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులతో ముఖాముఖి కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, లక్కినేని సత్యనారాయణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, ముఖ్యంగా న్యాయవాద వృత్తి లో ప్రతిష్ఠను నిలుపుకోవడానికి, వారి ఆరోగ్య భద్రతను, ఆర్థిక స్థిరతను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు.

ముఖ్యంగా, న్యాయవాదుల కోసం ప్రత్యేక హెల్త్ కార్డుల అమలు ద్వారా, వైద్య సేవలకు అందుబాటులో కల్పించడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతకు మేరుగైన భరోసా ఇచ్చిందని నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది న్యాయవాదులకు మరియు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు.

కోవిడ్-19 మహమ్మారి సమయంలో, దేశం మొత్తం లాక్‌డౌన్ లో ఉండగా, న్యాయవాదులు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అందరు న్యాయవాదులకు రెండు పర్యాయాలు ఆర్థిక సహకారం అందించారని ఇది అప్పట్లో దేశంలో మరెక్కడా జరుగని విధంగా ఒక మైలురాయిగా నిలిచిందన్నారు.

ఈ చర్యలన్నీ న్యాయవాద వృత్తి పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ దృఢమైన పక్షపాతం, నిబద్ధత, గౌరవం అనే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానాల్లో భాగం చేసుకొని, న్యాయవాదులకు వంద కోట్ల రూపాయలతో నిధితో అడ్వకేట్స్ వేల్ఫేర్ ట్రస్టు ను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడిన ఏకైక ప్రభుత్వం టబిఆర్ఎస్ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పవచ్చు అని అన్నారు.

ఈ నేపథ్యంలో,న్యాయవాద సంఘాలు, న్యాయవాదులు, ఈ సేవలను గుర్తుంచుకొని, బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయవాదుల మద్దతు బిఆర్ఎస్ కు అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ, బిఆర్ఎస్ లీగల్ సెల్ సినియర్ న్యాయవాదులు వై.బాబురావు, తోగరు రాజశేఖర్, యస్.విజయ భాస్కర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సినియర్ న్యాయవాదులు ఆర్.విజయ్ కుమార్, వి.నాగిరెడ్డి, వి.కోటం రాజు, జే.పద్మనాభరావు, జీ.రాంముర్తీ, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, యర్ర కామేష్, బండ్ల రాజశేఖర్, డి. రాజేందర్, బిఆర్ఎస్ లీగల్ సెల్ భాధ్యులు సంకుబాపన అనుదీప్, సామంత్, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, మునికోటి రాకేష్, లావుడ్య రమేష్, థరవత్ రాధాకృష్ణ, సయ్యద్ ముజిబ్ ఉల్లా, మహేష్ ఆనంద్, మహిళా న్యాయవాదులు ఆడపాల మహాలక్ష్మి, కాకాటి నీలివేణి, జ్యోతి విశ్వకర్మ, అరుణ లత, బేబి షామిలి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి..





**విలేకరుల సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 22 (అక్షరంన్యూస్)

దండకారణ్యం నారాయణపూర్, బస్తర్ లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు బసవరాజ్ తో పాటు మరో 26 మంది ఎన్కౌంటర్ పైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి చే న్యాయ విచారణ జరిపించాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, మేధావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచికంటి భవన్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, మేధావులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ పౌర సమూహం(సిసిఏ)నాయకులు కాకి భాస్కర్, రవి మారుత్, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, తుడుం దెబ్బ నాయకులు రమనాల లక్ష్మయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు సంజీవరావులు మాట్లాడు తూ.. గత మూడు నెలలుగా మావోయిస్టు పార్టీ మేము కాల్పుల విరమణ ప్రకటించాం, శాంతి చర్చలకు రావడానికి సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణలో ఉన్న మావోయిస్టుల మీద యుద్ధం చేయడానికి ఎలా వస్తారని, కచ్చితంగా ఇది ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా చేసిన హత్యలని పేర్కొన్నారు. మధ్య భారతదేశంలో ఉన్న ఖనిజ సంపదంతా బడా కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసులపై దాడులు చేస్తూ చంపేస్తున్నారని విమర్శించారు. భారత్ - పాకిస్తాన్ బోర్డర్ లో ఉండాల్సినటువంటి డ్రోన్లు, పారా మిలిటరీ బలగాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నరమేదాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఈ దేశ ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా ఎన్కౌంటర్ పై స్పందించి మేము విజయం సాధించాం అని గొప్పగా చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులని, మావోయిస్టులని ఎన్కౌంటర్ పేరుతో చంపి వీరత్వం అనుకోవడం చేతకానితనమన్నారు. ఆదివాసులపై నరమేధాన్ని సృష్టించి కర్రెగుట్టలపైన జాతీయజెండాతో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి దేశ పౌరులను కాల్చి చంపితే పట్టుకోవడం చేతకాదు కానీ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేశవరావును నిర్దాక్షిణ్యంగా పట్టుకొచ్చి చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలన చేస్తున్న ఈ మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, మాస్ లైన్ జిల్లా నాయకులు సి.వై పుల్లయ్య, ఝాన్సీ, న్యూడెమోక్రసీ నాయకులు మోహన్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, జార్జి రెడ్డి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు నరేందర్, అశోక్ పాల్గొన్నారు.

## శుభ కార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అరుణ తార

మద్నూర్ /మే 22 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని కటిక సుభాష్ ఇంటి శుభ కార్యంలో మాజీ ఎమ్మెల్యే అరుణ తార పాల్గొన్నారు. కటిక సుభాష్ ఇంట్లో పెళ్లి హడావిడి ఉండటం తో ఇంటికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే అరుణ తారకు కటిక సుభాష్ కుటుంబ సభ్యులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. పెళ్లి శుక్రవారం రోజున నిజామాబాదు లో ఉండటం తో వారి ఇంటికి వెళ్లి అడ్వాన్సుగా పెళ్లి శుభాకాంక్షలు అనీ వధువును తెలిపారు. నిండు నూరేళ్లు రెండు కుటుంబ సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆశీర్వదించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే అరుణ తార తో పాటు బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు తెప్పవార్ తుకారం, సీనియర్ నాయకుడు యాదవ్, తదితరులు




పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ బయోపిక్



బాలీవుడ్ నుంచి ఈ ఏడాది వచ్చిన 'ఛావా' చిత్రం ఎంత ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. మొదటి షోతోనే బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుని కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధిస్తూ ట్రేడ్ నిపుణులను సైతం ఆశ్చర్యపరిచింది. బాలీవుడ్ బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టిన 'ఛావా' సినిమా భారతదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇందులో విక్కీ కౌశల్ మరాఠా యోధుడి పాత్రలో నటించి అభిమానుల మెప్పు పొందగా. శంభాజీ భార్యగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పాత్రకు ప్రశంసలు దక్కాయి. అయితే ఈ చిత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్రపై తెరకెక్కిస్తే రికార్డు వసూళ్లు వచ్చాయి. మరి అలాంటిది శివాజీ మహారాజ్ పైనే తెరకెక్కిస్తే? దాని హైప్ ఇంకెలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. అవును బాలీవుడ్ నుంచి మరో బయోపిక్ అనౌన్స్ అయ్యింది. 'రాజ శివాజి' అనే ఈ చిత్రాన్ని ప్రముఖ హీరో రితేష్ దేశ్ ముఖ్ దర్శకత్వం వహిస్తుండడం తో పాటుగా శివాజీ మహారాజ్ పాత్ర కూడా తానే పోషించనున్నాడు. ఇక తనతో పాటుగా సంజయ్ దత్ ఇంకా అభిషేక్ బచ్చన్ తదితరులు కూడా నటిస్తున్నారు. అలాగే అజయ్ ? అతుల్ లు సంగీతం అందిస్తుండగా, వచ్చే ఏడాది మే 1 మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా ఈ మూవీ విడుదలకు ఎ÷-లాన్ చేయనున్నారట.దీనికి సంబంధించిన పోస్టర్ వైరల్ అవుతుంది.

## కేన్స్‌లో అమ్మ జ్ఞాపకాలు పలకరించాయ్: జాన్వీ



ఫ్రాన్స్ వేదికగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మే 13న ప్రారంభమైన ఈ ఈవెంట్ లో ఐశ్వర్య రాయ్, ఊర్వశి రౌతెలా, దిశా మదన్ తదితర భారతీయ ముద్దుగుమ్మలు తళుక్కుమన్నారు. రెడ్ కార్పెట్ పై నడిచి కెమెరాలకు పోజులిచ్చారు. ఈసారి తాజాగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ కూడా మొదటి సారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైంది. ఈ సందదర్భంగా లేత గులాబీ పొడవాటి గౌన్‌ను ధరించిన ఆమె, రెడ్ కార్పెట్‌పై హొళయలొలికించింది. తన స్టైలిష్ అండ్ ట్రెడిషనల్ లుక్ తో తన తల్లి శ్రీదేవిని గుర్తుచేసింది. అయితే కేన్స్ లో అడుగు పెట్టడం గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు తల్లిని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయింది..జాన్వీ మాట్లాడుతూ.. 'హాలీడే ఎంజాయ్ చేయడానికి అమ్మ తరచూ మిమ్మల్ని ఇక్కడికి తీసుకువస్తుండేది. అమ్మకు కేన్స్ అంటే ఎంతో ఇష్టం. నాకు గుర్తున్నంతవరకు వరుసగా నాలుగు సంవత్సరాలపాటు వేసవి సెలవులకు ఇక్కడికే వచ్చాం. ఈరోజు నేను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తొలిసారి పాల్గొనడం నా కుటుంయినికి ఎంతో ప్రత్యేకమైన విషయం. నటిగా అమ్మ ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంది. ఆమెకు సంబంధించిన ప్రతి కార్యక్రమానికి నన్ను తీసుకువెళ్ళింది. ఆమె విజయాలను కుటుంబమంతా సెలబ్రేట్ చేసుకునే వాళ్లం. ఆ రోజులు మాకెప్పటికీ గుర్తుంటాయి. అలాంటిది ఈరోజు మేమంతా మళ్ళీ కేన్స్ లోకి అడుగు పెట్టాం.. నాతోపాటు నాన్న, చెల్లి కూడా వచ్చారు. అమ్మ లేకుండా ఇక్కడికి రావడం నాకెంతో బాధగా ఉంది. ఆమెను నేనెంతో మిస్ అవుతున్నాను' అని జాన్వీ కపూర్ తెలిపింది.

# టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి..

**జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**టిజేఎఫ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించినమంత్రి పొంగులేటి ..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్తులు అనే విధానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఏర్పడిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) యూనియన్? పురుడుపోసుకొని 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ లో అట్టహాసంగా జరగనున్న రజతోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని టిజెఎఫ్? జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం టియుడబ్ల్యూజే (టిజెఎఫ్) వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి లు మాట్లాడుతూ.. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాలను నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

### 24న ఆర్టిఐ కమిషనర్ సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావు కు అభినందన సభ

ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతులు చేపట్టిన ఖమ్మంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావుకు ఈ నెల 24న ఖమ్మంలో ఆత్మీయ అభినందన సభను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, వనం నాగయ్య, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నరాని సాయి, కెమెరామెన్ల సంఘం పృద్వి, గడ్డం సతీష్, శంకర్, నాయకులు వెంకటకృష్ణ, పిసిడబ్ల్యూ నరేష్, పొన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, వెంపటి నాయుడు, రాజేందర్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు






మద్నూర్ /మే 22 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం పెద్ద శక్కర్గ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పత్రాలు పంపిణి చేయడం జరిగిందని మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ తెలిపారు. గురువారం రోజున పెద్ద శక్కర్గ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి మొగ్గు కార్యక్రమం లో ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. గ్రామంలో అర్హులైన వారికి ఎమ్మెల్యే కాంతారావు ద్వారా ఇందిరమ్మ ఇంటి పత్రాలు అందజేశారు. వర్షం పడుతున్న ప్రజలకు నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే కాంతారావు మొగ్గు వేసి భూమి పూజలో పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ ఇప్పటి ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పేదలకు గూడు కోసం వారికి ఒక స్వంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో అర్హులైన వారికి 5 లక్షల రూపాయలు విడతల వారీగా ఇంటి నిర్మాణం కొరకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు , ఇందిరమ్మ ఇల్లు, గ్రామ గ్రామాన ప్రజలకు సౌకర్యాలు కలగాలని వారి యొక్క సమస్యలు తీరాలని నూతన సిసి రోడ్డు పనుల నిర్మాణాలు చేపట్టిన విషయాలను తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల వారి అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడటం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని వర్గాల యొక్క సహకారం తో కాంగ్రెస్ పార్టీ శ్రేణులాను అధిక మెజారిటీలతో గెల్పించుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి పర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి, అమూల్ , ఎంపీడీఓ శ్రీ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# లక్నోకు ఓదార్పు విజయం

**33 పరుగుల తేడాతో గుజరాత్ ఓటమి**

**మిచెల్ మార్ష్ విధ్వంసకర సెంచరీ**



అహ్మదాబాద్, మే 22: ఐపీఎల్ 18వ సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్ అవకాశాలు కోల్పోయిన లక్నో సూపర్ జెయింట్స్ ఓదార్పు విజయాన్ని అందుకుంది. గురువారం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో 33 పరుగుల తేడాతో లక్నో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 235 పరుగుల భారీ స్కోరు చేసింది. మిచెల్ మార్ష్ (64 బంతుల్లో 117) సెంచరీతో చెలరేగగా.. నికోలస్ పూరన్ (56 నాటౌట్) మెరుపు అర్ధశతకంతో అలరించాడు. అర్షద్ ఖాన్, సాయి కిషోర్ చెరొక వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 202 పరుగులకు పరిమితమైంది. షారుక్ ఖాన్ (57) టాప్ స్కోరర్‌గా నిలవగా.. రూథర్‌ఫోర్డ్ (38) పర్వాలేదనిపించాడు. లక్నో బౌలర్లలో విలియం రూర్కీ 3 వికెట్లతో రాణించాడు. నేడు జరగనున్న మ్యాచ్‌లో బెంగళూరుతో సన్‌రైజర్స్ తలపడనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609